కలెక్టర్ చేతుల మీదుగా గొర్రె బాపుకు అవార్డు



నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా భూపాలపల్లి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా చేనేత కార్మిక సంఘం మహాదేవపూర్ అధ్యక్షులు గొర్రె బాపు అవార్డు అందుకున్నారు. గురువారం గొర్రె బాపు విలేకకర్లతో మాట్లాడుతూ ఈ ప్రాంతం నుండి తమను గుర్తించి సన్మానించి అవార్డు ఇవ్వడం సంతోషకరమని పేర్కొన్నారు. తనకు అవార్డు రావడానికి కృషి చేసిన మండల పట్టు పరిశ్రమ అధికారి సమ్మయ్య, సంఘం సభ్యులు, జిల్లా అధికారులు, సహకరించారని వారికి కతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

శుక్రవారం 09 జూన్ 2023

న్యాయం చేయాలని కోరుతూ డీఈఓకు వినతి

నవతెలంగాణ-రేగొండ

అన్ని అర్హతలు ఉన్న తనకు న్యాయం చేయాలని కోరుతూ మండల కేంద్రం కు చెందిన మైస రాజేశ్వరి గురువారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రాన్ని ఇచ్చారు. వివరాల్లోకి వెళితే బాధితురాలి తెలిపిన వివరాలు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో అసిస్టెంట్ కుకింగ్ పోస్ట్ కు గత మార్చి నెలలో కుకింగ్ పోటీలను నిర్వహించగా ఆ కుకింగ్ పోటీలో ఏడుగురు పాల్గొని వంటలు చేయగా, అందులో నేను పాల్గొని వంటలను చేయగా ముగ్గురు కమిటీ సభ్యుల ఎంపిక మేరకు తన పేరు కూడా ఎంపిక చేశారు. ఎలాంటి అర్హతలు లేకున్నా వంటలు నిర్దీత కాల వ్యవధి ప్రకారం చేయనప్పటికీ, మండల కేంద్రంలోని ఉపాధి హామీ పథకం ఆఫీసులో అటెండర్ గా పని చేస్తున్న గండి కామారం గ్రామం మహా ముత్తారం మండలం చెందిన గండి సుమలత అనే అమ్మాయిని ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసం విషయమని ఆమె అన్నారు. స్థానికంగా మండలానికి చెందిన ఆమె కానప్పటికీ ఎంపిక చేశారని ఆమె ఆరోపించారు. అన్ని అర్హతలు ఉన్న తనకు న్యాయం చేయాలని కోరారు.



అన్ని రంగాల్లో

తెలంగాణ నెంబర్ వన్

- గణనీయమైన అభివృద్ధి సాధించాం
- మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో
- ఫిష్ ఫుడ్ ఫెస్టివల్, ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ను సందర్శన
- మంత్రి సత్యవతి రాథోడ్

వివరాలు 2లో..

అక్రమంగా నకిలీ విత్తనాల విక్రయాలు





- రెండు ముఠాలు అరెస్ట్, పరారీలో ముగ్గురు నిందితులు
- రూ. 2 కోట్ల విలువైన నకిలీ విత్తనాలు స్వాధీనం
- 7 టన్నుల విడి విత్తనాలు, 9765 నకిలీ విత్తనాల ప్యాకెట్లు స్వాధీనం
- కారు, రూ. 21 లక్షల నగదు, సంబంధిత సామాగ్రి స్వాధీనం
- వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్

వివరాలు మెయిన్ పేజీలో..



జర్నలిస్టుల పిల్లలకు

ఫీజు రాయితీ ఇవ్వాలి

- హన్మకొండ డీఈవోకు ప్రెస్ క్లబ్ కమిటీ వినతి

నవతెలంగాణ - హన్మకొండ

కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని హన్మకొండ డీఈవో అబ్దుల్ హై ని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ కోరింది. డీఈవో అబ్దుల్ హై ని హన్మకొండ లోని ఆయన కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు గురువారం కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులు చాలా మంది చాలీచాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారనీ, ప్రతీ సంవత్సరం పిల్లల స్కూల్ ఫీజులు మోయలేని భారమవుతున్నాయని తెలిపారు. హైదరాబాద్ లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తూ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని ఈ సందర్భంగా డీఈవోకు గుర్తు చేశారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యుల పిల్లలకు కూడా తప్పనిసరిగా ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని సదయ్య డీఈవోను కోరారు. ఈ సందర్భంగా డీఈవో అబ్దుల్ హై స్పందిస్తూ, జర్నలిస్ట్ పిల్లలకు కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు రాయితీ గురించి కలెక్టర్ గారితో చర్చిస్తామన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలతో, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి, ఫీజు రాయితీ కల్పించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కమిటీ ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, పొడిచెట్టి విష్ణువర్ధన్,ఈసీ మెంబర్లు హరీశ్, ఆంజనేయులు, రాజు పాల్గొన్నారు.

జాలరిగా మారిన

మంత్రి ఎర్రబెల్లి

- మత్స్య కారులతో చేపలు పట్టి అబ్బుర పర్చిన వైనం
- కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు



వివరాలు మెయిన్ లో..

పేదల కోసం పోరాడిన యోధుడు

భగవాన్ దాస్

- ఆయన స్ఫూర్తితో గుడిసె వాసులందరికీ పట్టాలు
- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం

వివరాలు 4 లో

మత్స్యరంగం అభివృద్ధిపై

ప్రభుత్వ ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ క్రిష్ణఆదిత్య
- ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం

వివరాలు 3 లో

మిషన్ కాకతీయతో

చెరువుల పునరుజ్జీవనం

- ఆయకట్టుంతటికీ సాగునీరు నెరవేరిన 60 ఏండ్ల కల
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

వివరాలు 4 లో

ప్రతి అడుగు సంక్షేమం వైపే



- మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు
- జిల్లాపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి
- జిల్లా ఆసుపత్రి క్రిటికల్ కేర్ యూనిట్‌కు రూ. 30 కోట్లు విడుదల
- సీఎం కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు
- జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజా సంక్షేమం వైపే అని ,ములుగు జిల్లా పై ముఖ్యమంత్రి కెసిఆర్ కు ప్రత్యేక శ్రద్ధ ఉందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నియోజక వర్గ ఇంచార్జి,జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. గురువారం ఆయన తెలంగాణ రాష్ట్ర ఐటీ,పురపాలక శాఖ మాత్యులు, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పర్యటనను గురించి జిల్లా కేంద్రం లోని జెడ్పీ కార్యాలయంలో పత్రికేయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన కేటీఆర్ కి ములుగు జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా 135 కోట్లతో వివిధ అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, స్వయం సహాయక సంఘాలకు ఆదయ అభివద్ధి కార్యక్రమంల కొరకు డిఆర్డిఏ ద్వారా బ్యాంకు లింకేజీ కింద 110 కోట్ల రూపాయల విడుదల, పరిశ్రమల స్థాపనకు ట్రైబల్ సంఘాలకు (జేఎల్జి) 110 కోట్లు అందించడం, ఆదివాసీ గిరిజన రైతులకు 17వేల ఏకరాల పోడు భూములకు పట్టాల హామీ యివ్వడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి 30 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ యూనిట్ కు నిధులు విడుదల చేసినందుకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కి ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకి, ములుగు జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు, సత్యవతి రాథోడ్ కి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లాలో జరుగుతున్న అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలు ములుగు జిల్లా పై ముఖ్యమంత్రి కి ఉన్న ప్రేమకు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. ములుగు జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యవతి రాథోడ్ చొరవతో రానున్న రోజులలో అధిక నిధులు కేటాయించి మరెంతగానో ములుగు జిల్లాను ముఖ్యమంత్రి కేసీఆర్ అభివద్ధి పథంలో నడిపిస్తారని తాను ఆశభావం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కర్నాటక ఫలితాలే

తెలంగాణలో పునరావృతం

- ప్రతిపక్ష ఎమ్మెల్యే అయినందుకే నాపై కక్ష సాధింపు
- ములుగు ప్రాంత ప్రజలకు కేటీఆర్ క్షమాపన చెప్పాలి
- ములుగు నియోజకవర్గ ప్రజలే నా బలం
- కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క

వివరాలు 2 లో

దేశానికే ఆదర్శం

తెలంగాణ రాష్ట్రం

- పాంనూర్ బంజారా కాల్వ బాధ్యత నాదే
- మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

వివరాలు 3 లో

తాటివనం దగ్ధం

- మంటల్లో కాలిపోయిన 100 తాటిచెట్లు
- గీత కార్మికులను ఆదుకోవాలని వేడుకోలు

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని తాటివనంలో గురువారం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోగా, 100 తాటి చెట్లు మంటల్లో అగ్నికి ఆహుతి అయ్యాయి. వేసవిలో రైతులు వరి పంట మోదళ్లను కాలబెట్టడానికి అంటిబెట్టగా గాలి దుమారానికి నిప్పు రాజుకుంటూ వెళ్లి తాటి వనంలోని తాటి చెట్లకు నిప్పు అంటుకొని కాలిపోయాయి. గీతా వత్తిపై ఆధారపడిన గీతా కార్మికులకు తాటి చెట్లు కాలిపోవడంతో జీవనాధారం లేకుండా పోయింది. అగ్ని ప్రమాదంలో ఉపాధి కోల్పోయిన గీతా కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు బుర్ర విజయ్ గౌడ్, తడక నాగరాజు, పోశాల జంపయ్య, మూల కిరణ్, మార్క కుమారస్వామి, గట్టు దేవేందర్, బిక్షపతి, శ్రీనివాస్, కుమారస్వామి, భాస్కర్, మొగిలి ప్రభుత్వాన్ని కోరారు.



ఉరేసుకుని వృద్ధుడు ఆత్మహత్య

నవతెలంగాణ-రేగొండ

ఉరివేసుకొని వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రేగొండ మండలంలోని నాగూర్లపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథల మేరకు వివరాలు నాగూర్లపల్లి గ్రామానికి చెందిన ముత్యాల కొమురయ్య 75 సంవత్సరాలు. అనారోగ్య కారణాలు, జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు వారు తెలిపారు. కాగా మృతిని కుమారుడు ముత్యాల కాటమరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
శుక్రవారం 09 జూన్ 2023
2

మంత్రి సత్యవతి, ఎమ్మెల్సీపల్లా,ఎమ్మెల్యే, గండ్ర జ్యోతికి సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలం అంబట్ పల్లి గ్రామంలో అన్నారం బారేజ్ వద్ద సాగు నీటి దినోత్సవ సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులగా మంత్రి సత్యవతి రాథోడ్,ఎమ్మెల్సీ, రైతు బంధు అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి , భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. వారికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.

అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్ వన్

మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రాణాలు పణంగా పెట్టి కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రంగాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో నెంబర్‌వన్ స్థానంలో అభివృద్ధి చెందిందని, గణనీయమైన అభివృద్ధి సాధించామని రాష్ట్ర గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మత్స్యశాఖ అధికారి నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను మంత్రి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి సందర్శించారు. జిల్లా ప్రజలకు మగశిర కార్తె శుభాకాంక్షలు తెలిపారు. నేడు చెరువుల పండుగను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 19 లక్షల ఎకరాలకు సాగు పెరిగింది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5వేల కోట్లతో చెరువుల పూడికలు తీసి ఏడాదికి రెండు పంటలు పండేలా చేసిన ఘనత సిఎం కేసీఆర్ కే దక్కుతుంది అన్నారు. నాడు తలమీద గోదావరి ఉన్న మన ప్రాంతం ఎడారిగా ఉండేది అని స్వరాష్ట్రంలో గత పాలకుల నిర్లక్ష్యం వల్లే చెరువులు పూర్తిగా ఎండిపోయాయని అన్నారు. నాడు చేపల దిగుమతి చేసుకునే స్థాయి నుండి నేడే ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి మత్స సంపద పెరిగింది అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించుకున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా చెరువులు జలకళను సంతరించుకున్నాయన్నారు. చెరువులో కోట్లాది ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా గంగపుత్రులు జీవనోపాధి పెరిగింది అన్నారు. మహబూబాబాద్ చేపల మార్కెట్ లో చేపలు రాశులుగా కుప్పలు పోసి అమ్ముతున్న పరిస్థితులు ఉన్నాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మత్స్య శాఖను ప్రోత్సహించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అంతరించి పోతున్న కులవత్తులను కాపాడుకోవడానికి, గ్రామీణ ప్రాంతాలు కళకళలాడేలా రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తుంది అన్నారు. సీఎం కేసీఆర్ కుల వృత్తులను ప్రోత్సహించడానికి దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ సతీమణి సీతామహాలక్ష్మీ, ఎంపీ, భారాస జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ, జెడ్పీ చైర్పర్సన్ అంగోత్ బిందు, మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, మత్స్యశాఖ అధికారి నాగమణి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ , మార్నేని వెంకన్న , గద్దె రవి గారు, గోగుల రాజు, కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, బాలు గారు, పెద్ది సైదులు, కర్పూరపు గోపి, అధికారులు పాల్గొన్నారు.

రూ. 20వేలు లంచం తీసుకుంటూ....

ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్

నవతెలంగాణ-తొర్రూరు



రూ.20వేలు లంచం తీసుకుంటుండగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి సుమతిని గురువారం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పి కే సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం... మరిపెడ మండలం రామోజీగూడెం తండాకు చెందిన ధరమ్ సోత్ వెంకన్న తన కుమారుడు ధరమ్‌సోత్ నరేష్‌కు లేబర్ కార్డు, నరేష్ మరణ ప్రయోజనం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నాడు. తరువాత లేబర్ ఆఫీసర్ పి సుమతిని కలువగా రూ.30వేలు లంచం డిమాండ్ చేసింది. రూ.20వేలు ముందుగా ఇవ్వాలని, మిగిలిన రూ.10,000 పని అయిన తర్వాత ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. ఆ ప్రకారమే రూ.20వేలు గురువారం బాధితుడు ధరంసోత్ వెంకన్న నుండి పి సుమతి తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రికార్డులు స్వాధీనపరచుకొని, కేసు నమోదు చేసి, సుమతిని అరెస్టు చేసినట్లు డీఎస్పి కె సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ అధికారులు శ్యాం సుందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు గురై టైలర్ మృతి

నవతెలంగాణ-గార్ల

వడదెబ్బతో అస్వస్థతకు గురై టైలర్ మృతిచెందిన విషాద సంఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రం లోని ఇందిరా నగర్ కాలానికి చెందిన తడికమల్ల శ్రీనివాస్(45) టైలర్ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నాడు.గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో అస్వస్థతకు గురై మరణించాడు. మతుడు శ్రీనివాస్ కు భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నారు. వడదెబ్బకు గురై మరణించిన శ్రీనివాస్ మృతదేహంపై సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు.

మిషన్ కాకతీయతో చెరువుల బలోపేతం

ఎమ్మెల్యే గండ్రవెంకటరమణారెడ్డి

నవతెలంగాణ- టేకుమట్ల



రాష్ట్రంలో మిషన్ కాకతీయ పథకంతో చెరువులను బలోపేతం చేశామని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అంకుషాపూర్, సోమనపల్లి, రాఘవ రెడ్డి పేట, వెలంపల్లి, కుందనపల్లి, టేకుమట్ల, రామకృష్టాపూర్ టి, వెంకట్రావుపల్లి, రామకష్టాపూర్ వి, పంగిడిపల్లి, గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా బతుకమ్మలు, బోనాలు, కోలాట బందాలు డప్పుచప్పులతో నృత్యాలు చేశారు. అనం తరం వెల్లంపల్లి, టేకుమట్ల సర్పంచుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ చెరువులను పూటికలు తీసి అభివృద్ధి చేయడం వల్ల మత్స్యకారులకు,వ్యవసాయదారులకు ఎంతో అభివద్ధి జరుగుతున్నది అన్నారు. భూగర్భ జలాలు పెరిగి రైతంగ అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దేశానికే ఆదర్శం అన్నారు. గతంలో రైతులు వేసిన పంటలు పంట చేతికి రాకముందే ఎండిపోయేవని, కానీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో వేసవిలో కూడా చెరువులలో నీరు నిండుకుండలా కనిపిస్తున్నాయి అన్నారు. రాష్ట్ర సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదని, దేశం మొత్తం తెలంగాణ అభివృద్ధి వైపే చూస్తున్నాయని అన్నారు. బీసీల అభివృద్ధికి కొత్త సంక్షేమ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి,జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఇరిగేషన్ డిఇ అమ్రపాలి, ఎఇ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం రిజర్వాయర్ల హబ్

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డా. రాజయ్య

నవతెలంగాణ- స్టేషన్‌ఘన్‌పూర్



ఎక్కడా లేనివిధంగా స్టేషన్ ఘనపూర్‌లో ఎనిమిది రిజర్వాయర్లతో, నియోజక వర్గం రిజర్వాయర్ల హబ్ గా మారిందని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య వర్ణించారు. గురువారం డివిజన్ కేంద్రంలో రిజ ర్వాయర్ చెరువు కట్టపై సర్పంచ్ సురేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. తొలుతకట్ట మైసమ్మ, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మిషన్ కాకతీయ మూడు విడతల పునరుద్ధరణతో ద్వారా రాష్ట్రంలోని 46 వేల చెరు వులను, కట్టలను చేయడంతో 262 టీఎంసీల నీటిని నిల్వ సామర్థ్యాన్ని పెంచుకొని భూగర్భ జలాలను పెంచుకు న్నామని అన్నారు. ముఖ్యంగా నియోజక వర్గం అంటేనే రిజర్వాయర్లే ఉన్నాయని పేరు పోయిందని అన్నారు. రైతుల పక్షపాతిగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ అభివద్ధి పథకాలను అమలు చేస్తూ, దేశంలో ఎక్కడాలేని విధంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. ఆర్డీఓ క్రిష్ణవేణి, ఏసీపీ రఘు చందర్, తహశీల్దార్ పూల్ సింగ్, ఎంపిపి కందుల రేఖ, ఎంపీటీసీలు నర్సింహులు, రాజు, దయాకర్, ముదిరాజ్ మహాసభ నాయకులు వెంకటేశ్వర్లు, అంజయ్య, రాజు, లింగం పాల్గొన్నారు.



మత్స్యరంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వం మత్స్య రంగం అభివద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంను జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బడే నాగ జ్యోతి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్ లతో కలసి జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. మత్స్యరంగ అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ రూపొందించిన బుక్లెట్‌ను ఆవిష్కరించారు. ఫిష్ ఫెస్టివల్ లో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా రాష్ట్రంలో నీలి విప్లవం వచ్చిందని, చేపల ఉత్పత్తి రెట్టింపైందని, చేపల వద్ధి గణనీయంగా పెరిగిందని అన్నారు. మత్స్యకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నీటి వనరులలో ఉచితంగా చేప, రొయ్య పిల్లలను వేస్తుందని, మత్స్య కారులకు వాహనాలు, రాయితీపై ప్రభుత్వం అందించిందని అన్నారు. జిల్లాలోని రామప్ప, లక్నవరం నరసింహ సాగర్, గుండ్ల వాగు చెరువులలో అధికంగాచేపల పెంపకం జరుగుతుందన్నారు. 9,10 వ తేదీలలో ఫిష్ ఫెస్టివల్ కొనసాగనున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాగ జ్యోతి, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడికతీత తీయడం, నీటి ప్రాజెక్టుల నిర్మాణం వల్ల వ్యవసాయ రంగంతోపాటు మత్స్యకార సంఘం ప్రగతి సాధించిందని తెలిపారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్ మాట్లాడుతూ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా చేపల ద్వారా తయారు చేసుకునే ఆహార పదార్థాలపై శిక్షణ అందించామని అన్నారు. మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం,నల్ల గుంట సభ్యులు వివిధ రకాల చేపల వంటకాలు చేసి ప్రదర్శించారు. ఫిష్ ఫ్రై, ఫిష్ బిర్యానీ, ఫిష్ కట్లెట్, ఫిష్ వడ, రొయ్యల ఫ్రై అద్భుతమైన వంటలు తయారు చేసి విక్రయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సాదు రఘు, అధ్యక్షులు పులుగుజ్జ వెంకన్న, చలువాయి అధ్యక్షులు గోల్కొండ రవి, సంఘం మల్లంపల్లి అధ్యక్షుడు కొమరం ప్రభాకర్, జిల్లా పేసా కోఆర్డినేటర్ సురేందర్, వాజేడు ఫిష్ ఫార్మర్ వర్మ, మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షురాలుడోలి కళావతి, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, మాజీ అధ్యక్షులు డోలి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది సంబురానికి వేదికలైన చెరువు గట్లు

నవతెలంగాణ- గోవిందరావుపేట



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు చెరువు గట్లు వేదికలయ్యాయి. జలకళతో తొణికిసలాడుతున్న చెరువుల వద్దకు గురువారం ఊరూరా ప్రజలు తరలివచ్చి ఎంతో ఉత్సాహంగా పాల్గొ న్నారు. బోనాలు, బతుకమ్మలు, వలల ప్రదర్శనలతో ఎటు చూసినా వెల్లివిరిసిన ఉత్సాహంతో పండుగ వాతావరణం కనిపించింది. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గోవిందరావు మండలం గ్రామం బుస్సాపూర్ లక్నవరం చెరువు కట్ట పై ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య, ఎస్పి గౌస్ ఆలంతో కలిసి పాల్గొన్నారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి ఈ వేడుకలో భాగస్వాము లయ్యారు. బతుకమ్మలను పేర్చి, ఆడపడుచులు గౌరమ్మను కొలుస్తూ మహిళలు ఉత్సహంగా పాల్గొన్నారు. చెరువుల ఔన్నత్యాన్ని చాటుతూ, గోరెటి వెంకన్న ఆలపించిన గేయాల రికార్డింగులు ఆలోచింపజేస్తూ అందరిలోనూ జోష్ నింపాయి. చెరువు గట్టున కట్ట మైసమ్మకు పూజలు చేసి కలెక్టర్, ఎస్పీ సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ కాకతీయ కార్యక్రమంతో చెరువులన్నీ పూర్వ వైభవాన్ని సంతరించుకున్నాయని అన్నారు. చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు భూగర్భ జలాలు గణనీయంగా వృద్ధి చెందాయన్నారు. పంటల సాగు భారీగా పెరిగిందన్నారు. రాష్ట్ర అవతరణ జరిగి తొమ్మిది సంవత్సరాలు ముగిసినందున 21 రోజులపాటు ప్రత్యేక రాష్ట్రంలో సాధించిన ఘనతలు, విజయాలను చాటి చెప్పేందుకు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈరోజు ఊరూరా చెరువుల పండగ వేడుక జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తుమ్మల హరిబాబు, ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి.డిఆర్డిఓ నాగ పద్మజ, తాసిల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్, సర్పంచ్ సింగం శ్రీలత చంద్రయ్య పాల్గొన్నారు.

మిషన్ కాకతీయతో నిండుకుండలా చెరువులు

ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య

నవతెలంగాణ-లింగాలగణపురం



మిషన్ కాకతీయ పథకంలో భాగంగా నాడు ఎండిపోయిన చెరువులు కుంటలు మిషన్ కాకతీయ పథకం ద్వారా నేడు గోదావరి వర్షపు జలాలతో నిండుకుండలా కళక ళలాడుతున్నాయని స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే డాక్టర్ తాటి కొండ రాజయ్య అన్నారు. గురువారం మండలం లోని కుందారం గ్రామం లోని ఊర చెరువు కట్ట వద్ద నీటిపా రుదల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఊర చెరువుల పండుగ కార్యక్రమంలో తాటికొండ రాజయ్య పాల్గొన్నారు. కుందారం ఊర చెరువు కట్ట వద్ద కట్ట మైసమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో చెరువుల పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కుందారం ఊర చెరువులో చెరువుల తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూలు , పండ్లు, పసుపు కుంకుమ, చీరే సారే చెరువుల తల్లికి సమర్పించారు. ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, సర్పంచ్ శాడ సుగుణ, ఎంపీటీసీ రజిత ఉపేందర్, మండల పట్టా అధ్యక్షుడు శ్రీనివాస్ నాగేందర్ దిశా జిల్లా కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, మండల యూత్ అధ్యక్షుడు శ్రీహరి విష్ణు, నాయకులు రామచందర్ అధికారులు ప్రజాప్రతినిధులు , ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామ శివారు గ్రామమైన కలికోటలో నిర్వహి స్తున్న భూలక్ష్మి,మాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమానికి గురువారం స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా ప్రత్యేక పూజలు నిర్వహించి రూ.25 వేలను ఉత్సవ కమిటీకి విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో అభివృద్ధి చెందాలన్నారు. ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా ఎల్లప్పుడు ఇలానే అందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. మండలంలోని వెలిశాల గ్రామంలో నిర్వహిస్తున్న ఆంజనేయ స్వామి విగ్రహ పున పున ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీకి రూ.10వేలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, సర్పంచులు నల్లబెల్లి రమ రవీందర్, చింతలపల్లి విజయ స్వామి రావు, ఎంపిటిసి సభ్యులు ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి,గంధం వజ్ర సారయ్య మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు, పార్టీ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



దేశానికే ఆదర్శం తెలంగాణ రాష్ట్రం

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

దేశంలోనే అతి ఎక్కువ వరిసాగు చేస్తూ, వరి పంటను పండించే రాష్ట్రం తెలంగాణాని, అన్నానికి అలమటించిన తెలంగాణ నేడు దేశానికి అన్నం పెట్టే స్థాయికి ఎదిగి, అన్నపూర్ణ తెలంగాణగా పేరు తెచ్చుకున్నదని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని రాఘవాపూర్ గ్రామం లో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం, తెలంగాణ అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చెరువు పండగలో భాగంగా పాంనూర్ గ్రామంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మల్లన్న గండి కుడి కాల్వ ద్వారా సాగునీటి పనులు ఆగస్టు లోపు పూర్తి అవుతాయని, ఖరీఫ్ లో సాగునీరు అందించి పంటలు పండించే వీలుంటుందన్నారు. రాఘవాపూర్ గ్రామ రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతుందన్నారు. గతంలో ఒక పంటకు కూడా సాగునీరు అందకపోయేదని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గ్రామగ్రామాన చెరువులు, కుంటలు బాగు చేసుకున్నామని తద్వారా నీటి నిలువ సామర్థ్యం పెరిగిందని, కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటుగా, పెండింగ్ ప్రాజెక్టులు నిర్మించుకున్నామని, తద్వారా రెండు పర్యాయాలు పంటను సాగు చేసుకునే వీలు వచ్చిందని అన్నారు. ప్రస్తుతం మాత్రం రాష్ట్రంలో రైతులు రెండు పంటలు బ్రహ్మాండంగా పండిస్తున్నారని అన్నారు. ఒకప్పుడైతే పొట్ట చేత పట్టుకొని, ఇండ్లకు తాళాలు వేసి, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేవారని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత తాగు, సాగు నీటికి కొదువలేదని, 24 గంటల కరెంటు అందిస్తున్నామని అన్నారు. మిషన్ కాకతీయ పనుల వల్ల భూగర్భ జలాలు పెరిగాయని అన్నారు. ఉప్పుగల్లు రిజర్వాయర్ జలకళ ఉట్టిపడుతుందన్నారు. పాంనూర్ గ్రామంలో ముదిరాజ్ కమిటీ భవనానికి రూ10 లక్షల మంజూరుచేశామని, బంజారా మార్ట్ నిర్మాణానికి రెండవసారి ప్రతిపాదన పంపిచామని, గ్రామ ప్రజలకు మాట ఇచ్చాను ఆ బంజారా మార్ట్ పూర్తి బాధ్యత తనదేనని అన్నారు. మొదటిసారి ఎన్నికల నిలబడినప్పుడు తనపై దాడి జరిగిందని, గ్రామ ప్రజలను కాపాడారని, గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా, శక్తివంచన మేరకు పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు రూరల్ జిల్లా అధ్యక్షుడు బెలిదే వెంకన్న, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, కార్యదర్శి బూర్ల శంకర్, ఆలయ కమిటీ నాయకులు పిట్టల క్రిష్ణ మూర్తి, పెద్ద వెంకటయ్య, కార్యదర్శి రాములు, పిట్టల రాజేందర్, రాజు, గిరి, సర్పంచ్ కోతి రేణుకా రాములు, ఎంపిటిసి ఇనుగాల రజిత రాజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుగాల సంపత్ రెడ్డి, బొమ్మినేని సురేందర్ రెడ్డి, కలకోల నరేందర్, జీడి ప్రసాద్, వినయ్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక ఫలితాలే తెలంగాణలో పునరావృతమవ్వడం ఖాయం

ప్రతిపక్ష ఎమ్మెల్యే అయినందుకే

కక్ష సాధింపు : ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు



కర్ణాటక ఫలితాలే తెలంగాణలో పునరావృతం అవ్వడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. గురువారం ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీతక్క మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డ కొద్ది మతి భ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్న తనపై ఆరోపణలు చేస్తారా అన్నారు. కేటీఆర్ చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. ములుగు ప్రజలు తప్పు చేశారని మాట్లాడిన కేటీఆర్ ఈ ప్రాంత ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. నిన్న జరిగిన కేటీఆర్ సభ రాజకీయ వేదికను తలపించేలా ఉందని, అధికారిక సమావేశంలో రాజకీయాలు మాట్లాడటం కేటీఆర్‌కు తగదన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని 2018 నుండి పోరాటం చేస్తుందని నేను ఉద్యమాలు మావి రాజభోగాలు మివా మల్లంపల్లి, రాజు పేట,లక్ష్మీ దేవిపేట మండలాలు చెయ్యమనడం తప్పా, గిరిజన యూనివర్సిటీ తరగతులు ప్రారంభించాలని అనడం తప్పా అన్నారు. గోదావరి జలాలు ములుగు ప్రాంతానికి ఇచ్చిన తరువాతనే మిగితా ప్రాంతాలకు తీసుకు రావాలనడం తప్పా, ఏటూరు నాగారం మండల కేంద్రంగా రెవెన్యూ డివిజన్ చెయ్యమనడం తప్పా అని నిలదీశారు. ములుగు జిల్లాలో నెలకొన్న ఇతర సమ్యలపై నిలదీయడం తప్పా అని ప్రశ్నించారు. నా ఊపిరి ఉన్నంత వరకు ములుగు ప్రాంత ప్రజల కోసం పని చేస్తానని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి బాగ్‌వాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ చాంద్‌పాషా, జాడి వెంకటేశ్వర్లు,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి, బండి శ్రీనివాస్, నల్లెలభరత్ కుమార్,సర్పంచ్ గండి కల్పన కుమార్,చింత నిప్పుల భిక్ష పతి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, అధికార ప్రతినిధి వంశీ కష్ణ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకరయ్య,ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆజ్జు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్య,వైద్యం ప్రభుత్వ బాధ్యత : యూటీఎఫ్

నవతెలంగాణ-బచ్చన్నపేట



ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ద్వారా మాత్రమే అందరికి నాణ్యమైన విద్య అందుతుందని, విద్యవైద్యాన్ని ఉచితంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే నని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు. గురువారం జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బచ్చన్నపేటమండల కేంద్రంలో నిర్వహించిన బడి బాట కార్యక్రమ సమావేశంలో మండల అధ్యక్షులు కృష్ణ మూర్తితో కలిసి చావా రవి మాట్లాడుతూ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి మౌలిక వసతులు కల్పించాలన్నారు. మన ఊరు మనబడి పనులను త్వరగా పూర్తిచేయాలని కోరారు జిల్లా పరిషద్ వైస్ చైర్పర్సన్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ లతల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లల భవిష్యత్తుకొరకు ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. అంతకు ముందు బడిబాట ను విజయవంతం చేయాలని ప్రచారం చేశారు. గోపాల్ నగర్,నక్కవానిగూడెం,ఇటికాలపల్లి,రామచంద్ర పురం,కొన్నెపడమటి కేశ్వాపూర్ తో నాగిరెడ్డిపల్లిలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్,జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు, కోశాధికారి సుధాకర్, జిల్లా కార్యదర్శులు మడూరి వెంకటేష్,చిక్కుడు శ్రీనివాస్, ముషీర్‌ఖాన్, సుధీర్‌రెడ్డి, బచ్చన్నపేట్ ప్రధాన కార్యదర్శి కనకయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆజంజాహి మిల్లు భూముల్లోనే ఇవ్వాలి

నవతెలంగాణా - మట్టేవాడ

అజం జాహి మిల్లు భూముల్లోనే కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కార్మిక సంఘాల ప్రజా సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ అధ్యక్షతనగురువారం శివ నగర్ లోని సిపిఐ కార్యాలయంలో కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు బిఎంఎస్ టిఎస్‌టియుసి ఏఐఎఫ్టియు ఆధ్వర్యంలో ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లా అధికారులు కార్మికులతో సమావేశం జరిపినట్లు చేసి బలవంతంగా పట్టాలు పంపిణీ చేశారని ఆరోపించారు. మిల్లులో పనిచేసిన కార్మికులంతా కాశిబుగ్గ లేబర్ కాలనీ చుట్టుపక్కల ప్రాంతాలవారే అన్నారు. వారికి ఇక్కడ పట్టాలివ్వకుండా 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న మడిపల్లి గ్రామ శివారులో ఇస్తున్నారని, డిజిటల్ మ్యాపు సృష్టించి కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆఫీసు నిర్మాణానికి మిల్లు భూముల్లోని ఆరు ఎకరాల ఆరు గుంటలు పోగా ఇంకా దాదాపు 23 ఎకరాల స్థలం ఉందని తెలిపారు. ఈ భూమిని 318 మంది కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఆ రెల్లి కష్ణ, కార్మిక నాయకులు నాగపురి వెంకటేశ్వర్లు, కత్తెరసాల జగన్, ఆకుల మురళి, బైరబోయిన ఐలయ్య, మచ్చ రాజు, రైతు సంఘం నాయకులు వీరగోని శంకరయ్య, రాచర్ల బాలరాజు, కొండన్న తెలంగాణ కొమురయ్య, కేడల ప్రసాదు, లతోపాటు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధే ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం



గ్రామీణ పల్లె ప్రాంతాల అభివద్ధి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. గురువారం మండలం లోని కుందారం గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రగతి నివేదిక పాదయాత్ర పల్లెనిద్ర కార్యక్రమంలో రాత్రి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజలతో ముఖాముఖి చర్చించారు. ఉదయం గ్రామంలో వాడలు తిరుగూతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ చేపట్టిన పలు అభివద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విషయాలను వెల్లడించారు.అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక అభివద్ధి కోసం సిఎం కెసిఆర్ అహర్నిశలు కషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, సర్పంచి శాడ సుగుణ,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్, భాగ్యలక్ష్మి శ్రీవారి, రామచంద్రయ్య, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు



నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. వకృత్వం, వ్యాసరచన, పాటలు, రంగోలి, పెయింటింగ్, ఆటల పోటీల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రహత్‌ఖానం ప్రారంభించారు. పోటీల వల్ల విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ధృడత్వం మెరుగుపడుతుందన్నారు. తెలంగాణ ఆవిర్భావంలో పడిన శ్రమ ఫలితాన్ని భవిష్యత్ తరాల వారికి అందించిన వారం అవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బందం విజయ్‌కుమార్ డాక్టర్ డి శ్రీనివాస్, వి రమేష్, డాక్టర్ పి రాజు, టి రజిత, వి పరుశరాములు అఫ్రా, ఎం మహేష్, సిహెచ్ రాజేందర్, జి రమేష్, జి రవీందర్ అధ్యాపకేతర బృందం ఏ వేణుగోపాల్, కే రవీందర్, కరీంబి, శివ, కే.భాగ్యలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

భూపాలపల్లి, ములుగు, జనగామ

శుక్రవారం 09 జూన్ 2023

ప్రజలు సుభిక్షంగా ఉండాలి : బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో శ్రీలక్ష్మి, భూలక్ష్మి,బొడ్రాయి,పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలై ఏడాది పూర్తి అయిన సందర్భంగా గురువారం మారు కొలుపు కొలిచారు. కాటారం పిఏసిఎస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు చల్లా నారాయణరెడ్డి పాల్గొని రూ.10వేలు ఉత్సవ కమిటికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయ-నాగేశ్వర్ రావు, బండ విష్ణు, కోట సురేష్, తాళ్ళ రవీందర్ రెడ్డి, బియ్యని రాజమౌళి, జక్కుల లక్ష్మణ్, గంగుల రమేష్, నారా రమేశ్, కీర్తి రాములు, సురేష్,జోడు సది, కమిటీ మెంబెర్స్, పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు చేయాలి : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు



వరి ధాన్యం కొనుగోలు చేయాలని,వానలు పడితే రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుందని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కృష్ణ ఆదిత్యను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకొలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి రైతులు పండించిన వరి ధాన్యంను కొనుగోలు చేయాలని అన్నారు. రైతుల దగ్గర తాలు తేమ తరుగు పేరుతో క్వింటాకు 5 నుండి 10 కేజీలు కట్ చేస్తున్నారన్నారు. రైతుల వరి ధాన్యం కంటాలు జరిగి 10 నుండి 20 రోజులు కావస్తున్నా లారీల కొరుత ఉందని, లారీల కాంట్రాక్టర్ మోకం చాటేస్తున్నారని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన రైతుల వరి ధాన్యం కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా సర్పంచ్ గండి కల్పన కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, అధికార ప్రతినిధి వంశీకృష్ణ, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆజ్జు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి : అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్

నవతెలంగాణ - ములుగు

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తాగునీటి వసతి, విద్యుత్, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రశ్నపత్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఓపెన్ చేసి ఎలాంటి పొరపాటు జరగకుండా చూడాలని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్, ఏర్పరిచి పర్యవేక్షణ చేయాలని, అందరు విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటర్ విద్య అధికారి వెంకటేశ్వర్లు, డిఈసి సభ్యులు ఎంపీ భగవాన్ శీల్, రాజేంద్రప్రసాద్ రెవెన్యూ ,పోలీస్, విద్యుత్‌శాఖ, ఆర్టిసి,పోస్టల్, మెడికల్, డీఈఓ, తదితర అధికారులు పాల్గొన్నారు.

గుండ్ల పహాడ్‌లో గోదాముల పరిశీలన

ధాన్యం నిల్వ ఉంచేందుకు వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గుండ్ల పహాడ్ గ్రామంలోని స్టేట్ వర్క్ హౌసింగ్ కార్పొరేషన్‌కి సంబంధించిన గోడౌన్ జిల్లా ఆదనపు కలెక్టర్ వైవి గణేష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలోని బాయిల్డ్ రైస్ మిల్స్ కేవలం 5 మాత్రమే ఉన్నందున కొనుగోలు చేసిన, సేకరించిన ధాన్యం, మిల్లులకు రవాణా చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. చాలా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే ఉంటోందన్నారు. దీనిని ఎదుర్కోవడానికి పక్క జిల్లా వరంగల్ లోని గుండ్ల పహాడ్ గ్రామంలోని గోడౌన్‌లో ములుగు జిల్లాకు సంబంధించిన ధాన్యం నిల్వ ఉంచడానికి ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రెండు రోజులలో ఈ గోడౌన్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నదని, అప్పుడే గోడౌన్ లోకి కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని నేరుగా రవాణా చేయడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ గోడౌన్‌లో పదివేల మెట్రిక్ టన్నుల నిల్వ చేసే సామర్థ్యం ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ అరవింద రెడ్డి, ములుగు జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధి బందం, మేనేజర్ వరంగల్ సుధాకర్, సమీర్, మేనేజర్ హౌసింగ్ కార్పొరేషన్, స్థానిక సర్పంచ్ కట్ల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలిస్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ- ములుగు

ములుగు వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ములుగు పోలీసుల ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేకంగా వృద్దులు, గొత్తికోయల కొరకు ఆశ్రమం హ్యాండ్ ఆఫ్ హెూప్ సంస్థ స్పాన్సర్షిప్‌తో మెగా హెల్త్ క్యాంప్‌ను జిల్లా ఎస్పీ గౌస్ ఆలం గురువారం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ మెడికల్ క్యాంప్‌లో పలు రకాలైన పరీక్షలను ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి కళ్ళద్దాలు ఇవ్వబడతాయని అన్నారు. వివిధ వ్యాధులకు ముందస్తుగా రక్త పరీక్షలు చేసి తగు సూచనలు ఇస్తారని, వృద్ధులకు ఈసీజీ, పంటి సంబంధిత బాధితులకు డెంటల్ పరీక్షలు నిర్వహించి తగు మందులను అందజేస్తారని తెలిపారు. ప్రత్యేకంగా మహిళల గైనిక్ సమస్యల కోసం మొబైల్ అంబులెన్స్ ను ప్రారంభించగా ఎస్పీ, ఎక్స్రే రేడియాలజీ ల్యాబ్‌ను ఓఎస్డి అశోక్ కుమార్ ప్రారంభించారు. అనంతరం వైద్య పరీక్షలు ముగిసిన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జవహర్ కెన్నెడీ, డిఎస్పిడిసిఆర్బి సుభాష్ బాబు, డిఎస్పి ములుగు రవీందర్, ఎస్ఐ వెంకటాపూర్ తాజుద్దీన్, పీహెచ్‌సీ డాక్టర్ శ్రీకాంత్, సర్పంచ్ అశోక్ పాల్గొన్నారు.

వర్షాధార పంటల సాగు వివరాల సేకరణ

వ్యవసాయ విస్తరణ అధికారి దాదా సింగ్

నవతెలంగాణ-గోవిందరావుపేట



వర్షాధార పంటల సాగు వివరాలను సేకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి (రంగాపూర్ క్లస్టర్) దాదా సింగ్ తెలిపారు. గురువారం మండలంలోని పస్రా గ్రామంలో చెరువులు కుంటలు బోరు బావులు కింద రైతులు ఎవరెవరు ఎన్ని ఎకరాలను ఏ పంటలు సాగు చేస్తున్నారు తదితర వివరాలను సమగ్రంగా సేకరించారు. రైతులు కూడా ఈ సేకరణలు అధికారులతో సహకరించి పూర్తి వివరాలను అందించాలని సూచించారు. దీనివల్ల ఏఏ పంటలు మండలంలో ఎంత విస్తీర్ణంలో సాగు అవుతున్నాయి ? ఆయా పంటలకు ఎరువులు ఎంత మాత్రం అవసరం ఉంటాయనే వివరాలను ఉన్నతాధికారులకు అందించే వీలు ఉంటుందని అన్నారు. రంగాపూర్ క్లస్టర్లు పూర్తి సాగు విస్తీర్ణం సేకరించే కార్యక్రమానికి రైతులు ప్రజాప్రతినిధుల తోడ్పాటు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముద్దబోయిన రాము, పలువురు రైతులు పాల్గొన్నారు.

లింకు రోడ్ల అభివృద్ధికి మంత్రి ఎర్రబెల్లి కృషి

రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

నవతెలంగాణ-పాలకుర్తి



గ్రామీణ ప్రాంతాల్లోని లింకు రోడ్ల అభివద్ధికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కృషి చేస్తున్నారని పెద్ద తండా (కె) సర్పంచ్ లావుడియా శాంతమ్మ అన్నారు. గురువారం మండలంలోని పెద్దతండా కే శివారు శీతి తండా నుండి కొండాపురం శివారు మేకల తండా ఎక్స్ రోడ్డు వరకు మంజూరైన బీటీ రోడ్డు పనులను కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవా నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతమ్మ మాట్లాడుతూ గిరిజనులకు చట్టసభల్లో ప్రాధాన్యత ఉండాలని ఆకాంక్షతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దారని అన్నారు. కొత్త గ్రామపంచాయతీలకు ఆవాస ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం ఉండాలనే లక్ష్యంతో మంత్రి ఎర్రబెల్లి రోడ్ల అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లావుడియా లలిత దేవేందర్, బీఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ధరావత్ యాకూబ్ నాయక్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్‌నాయక్, లావుడియా అశోక్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.







ఘనంగా ఊరూరా చెరువుల పండుగ

కొడకండ్లలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ- కొడకండ్ల

తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా గురువారం మండలంలోని రంగాపురం గ్రామంలో స్థానిక సర్పంచ్ వల్లూరి సైదులు ఆధ్వర్యంలో జరుగుతున్న చెరువుల పండుగ ఉత్సవాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని కట్టమైసమ్మ తల్లికి బోనంతో వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కేసీఆర్ సారథ్యంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలకు అందేలా కృషి చేయడం జరిగిందన్నారు. చెరువుల పండుగ ఉత్సవాల్లో భాగంగా మహిళలు కోలాటాలు నృత్యాలు చేశారు. డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, మండల అధ్యక్షుడు రామోజీ, జెడ్పిటిసి సత్యమ్మ, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.











నర్మెట్ట : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతోపాటు 13 గ్రామాల్లో గురువారం ఊరురా చెరువుల పండుగ నిర్వహించనున్నారు ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలోని బొమ్మకూరు, వెల్దండ, కన్నెబోయినగూడెం, మచ్చు పహర్, హన్మంతాపూర్ తదితర గ్రామాల్లో చెరువుల వద్ద విద్యుద్దీపాల అలంకరణ, కట్టమైసమ్మకు బోనాలు, బతుకమ్మ, సామూహిక భోజనాల ఏర్పాట్లు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేష్, జడ్పీ కోఆప్షన్ ఎండి గౌస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు శివరజు, కమలాకర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో ఖాజా మోహినిద్దిన్, ఆయా గ్రామాల సర్పంచులు మహిళలు, వార్డు సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గణపురం : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం ఊరూరా చెరువుల పండుగ దినోత్సవ వేడుకలను గణపురం కొండాపూర్ ధర్మారావుపేట చేల్పూర్ కర్కపల్లి బుర్రకాయల గూడెం గాంధీనగర్ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ పాటలతో ఆటపాటలతో ఊరేగింపుగా చెరువుల వద్దకు వెళ్లి సమావేశమయ్యారు సర్పంచులు నారగాని దేవేందర్ గౌడ్ నడిపెల్లి మధుసూదన్ రావు పొట్లనగేష్ కాలియా రజిత బాబు మామిడి రవి రామంచ భద్రయ్య మాదం మమతాసుధాకర్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఎంపీడీవో అరుంధతి, ఈవో పీఆర్డి హరి చంద్రరెడ్డి, పంచాయతీ కార్యదర్శి విజేందర్ పాల్గొన్నారు.



వాజేడు : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం వాజేడు మండలం గుమ్మడి దొడ్డి, మొరుమూరు పంచాయతీలలో చెరువుల పండుగ ఉత్సవాలు పంచాయతీ సర్పంచ్‌లు,కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామాల్లో చిన్న పెద్ద అంతా కలిసి డప్పు వాయిద్యాలు బోనాలు, బతుకమ్మలతో తరలి వెళ్లి చెరువు గట్లపై ముగ్గుల తోరణాలతో అలంకరించి సాంస్కృతిక నృత్యాలతో చెరువుల పండుగను ఉత్సాహ భరితంగా జరిపారు.

తరిగొప్పుల : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు చెరువుల పండగను పురస్కరిం చుకుని మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సర్పంచ్ ల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధి అక్కరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్ ఆధ్వర్యంలో జరిగిన చెరువు పండుగ కార్యక్రమా నికి ఎంపీపీ జొన్నగొని హరిత సుదర్శన్ గౌడ్ పాల్గొని బోనం సమర్పించారు. అనంతరం గ్రామస్థులతో బతుకమ్మ ఆడారు. అనంతరం చెరువు కట్ట ల వద్ద గ్రామస్తులందరికీ ఏర్పాటు చేసిన విందులో పాల్గొని అన్నదానం చేశారు. తహసిల్దార్ హరిప్రసాద్, ఎస్ఐ నరేష్, ఆర్ఐ రవీందర్, కార్యదర్శి అమరేందర్ రెడ్డి, అంగన్వాడీలు రమ, రజిత, ఏఎన్ఎం రాధిక, ఆశ స్వప్న బీఆర్ఎస్ నాయకులు జొన్న గొని కిష్టయ్య, రవీందర్, జయపల్, రామ రాజు,శ్రీనివాస్, రవి, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

లింఘాలగణపురం: తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు అద్దం పట్టేలా దశాబ్ది ఉత్సవాలు నాటి రోజుల్లో చెరువులు మత్తడి పోస్తే కట్ట మైసమ్మ పండుగలు జరిగేవేని జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నెలపోగుల, వడుచర్ల, బండ్లగుడెం గ్రామాలలో చెరువుల పండుగ కార్యక్రమం నిర్వహించారు. బోనాలు , బతుకమ్మలతో గ్రామస్థులు స్వాగతం పలిక గ్రామ చెరువులో గంగా పూజ నిర్వహించారు. అనంతరం కట్ట మైసమ్మ గుడి వద్ద గ్రామ మహిళలతో కలిసి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరణ నాటికి 55 చెరువులు , కుంటలు ఉండగా విడుతల వారీగా మిషన్ కాకతీయ పథకం కింద 35 చెరువులు సుమారు 10 కోట్లకు పైగా ఖర్చు చేసి పునరుద్దరణ చేసుకున్నాం అన్నారు. తద్వారా నేడు 4180 ఎకరాల ఆయకట్టుకు సాగుకు చెరువుల ద్వారా నీరు అందిస్తున్నామని అన్నారు. ఆయకట్టు కింద 10,500 టన్నుల ధాన్యం పండిస్తున్నట్లుతెలిపారు. 2014 తరువాత నేడు బెస్త సోదరులు, ముదిరాజు సోదరులు జీవనాధారం అయినా గణనీయంగా 870 టన్నుల చేవల ఉత్పత్తి అవుతుందన్నారు. సబ్సిడీ రుణాలతో పాటుగా , పరికరాలను అందిస్తూ ఉన్నామన్నారు. ఇన్ని చేసిన సీఎం కేసీఆర్‌కు సంఘీభావంగా ఉండాలని కోరారు. నియోజక వర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బోల్లంపల్లి నాగేందర్, సర్పంచ్ లు దూసరి గణపతి, కదారి కష్ణ, కాటం విజయ కుమార్ స్వామి, దిశ కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి బోయిణీ రాజు, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, బోల్లంపల్లి మహేందర్ , వట్టిపల్లి సంపత్ తదితరులు ఉన్నారు.

పాలకుర్తి : గ్రామీణ ప్రాంతాల్లోని కాకతీయుల కాలం నాటి చెరువులను అభివద్ధి చేయడం తెలంగాణ ప్రభుత్వానికే సాధ్యమైందని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండ లంలోని సాగునీటి చెరువులు ఉన్న గ్రామాల్లో చెరువుల పండుగను నిర్వహించారు. జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుష్కురి శ్రీనివాసరావు, తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి, తొర్రూర్ సొసైటీల చైర్మన్లు బొబ్బల అశోక్ రెడ్డి, గోనే మైసిరెడ్డిలతో కలిసి చెరువుల పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నారు. చెరువుల పండుగ సందర్భంగా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో సహా పంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి చెరువులు పూడికతో కూరుకుపోయాయని తెలిపారు. రైతాంగానికి సాగునీరు అందించడంతోపాటు మత్స్య కారులకు చేపల పెంపకం కోసం తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయ పేరుతో చెరువులను అభివృద్ధి చేసిందని అన్నారు. చెరువుల అభివద్ధితో సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. సర్పంచులు ఎంపీటీసీలు ఇమ్మడి ప్రకాష్, పుష్కురి పార్వతి రాజేశ్వరరావు, మల్యాల సరిత పరశురాములు, మంద కొమురయ్య, బొమ్మగాని కొమురయ్య, పసులాది సుశీల వెంకటేష్, పోగు రాజేశ్వరి శ్రీనివాస్, గిరగాని హేమలత కుమారస్వామి గౌడ్, మాటూరి యాకయ్య, మడిపెల్లి కౌసల్య సోమయ్య పాల్గొన్నారు.

దేవరప్పుల : మండలంలోని నీర్మాల గ్రామంలో బతుకమ్మలతో జెడ్పిటిసి పల్లా భార్గవి, నీర్మాల ఎంపీటీసీ మేడ కళ్యాణి, గ్రామ మహిళలు పాల్గొని చెరువుల పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



నాడు రైతు కష్టాలు ... నేడు రైతు సంక్షేమం...

ములుగు జెడ్పీ చైర్మన్ జగదీశ్వర్

నవతెలంగాణ - ములుగు

గత పాలకుల హయంలో ఆనాడు రైతుల ఎంతో కష్టపడ్డారని ప్రస్తుత తరుణంలో రైతులు సంక్షేమంతో సుభిక్షంగా ఉన్నారని, కనీసం తాగడానికి నీరు దొరికిన రోజులు ఆనాడు వుండేవని, ఈనాడు చెరువులు నిండు కుండలా తొణికిసలాడుతున్నాయి అని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. గురువారం ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగమైన సాగు నీరు, ఆయకట్టు శాఖ వారు నిర్వహించే ఊరురా చెరువు పండుగ కార్యక్రమ ర్యాలీలో ఆయన పాల్గొని బోనం ఎత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్ది కాలంలో జరగని అభివద్ధి కేవలం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దశాబ్ది కాలంలోనే జరిగిందని అన్నారు. ఈ అభివద్ధిని ప్రజలకు కళ్ళకు పెట్టినట్లు చూపించేందుకే ఈ దశాబ్ది వేడుకలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. అనంతరం ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో నిర్వహించే బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ఆ కమిటీ వారికి రూ.50 వేలు అందించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏటూరు నాగారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన న్యూ అపోలో ఆసుపత్రిని పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు.



ఊరూరా చెరువు పండుగ దినోత్సవ వేడుకలు

హాజరైన ట్రైయినీ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం ఊరూరా చెరువుల పండుగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గణపురం, కొండాపూర్ ధర్మారావుపేట, చేల్పూర్ కర్కపల్లి, బుర్రకాయల గూడెం గాంధీనగర్ గ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు డిఆర్‌డిఓ పిడీ పురుషోత్తం, సొసైటీ చైర్మన్ పోరెడ్డి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ సత్యంబాబు పూర్ణచంద్రారెడ్డి సర్పంచులు నారగాని దేవేందర్‌గౌడ్, నడిపెల్లి మధుసూదన్‌రావు, పొట్లనగేష్, కాలియా రజిత బాబు, మామిడి రవి రామంచ భద్రయ్య, మాదం మమతా సుధాకర్ ఎంపీటీసీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో అరుంధతి ఈవో పీఆర్డి హరిచంద్ర రెడ్డి పంచాయతీ కార్యదర్శి విజేందర్, అజయ్ ముక్కర హేమంత్ బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీనరసింహారావు, ఉప సర్పంచ్ అశోక్ గుర్రం తిరుపతి, మల్లికార్జున్, గాజర్ల చింటూ, నాయకులు మోతే కరుణాకర్ రెడ్డి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కల్లాల్లోని ధాన్యాన్ని సకాలంలో తరలించాలి

జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

నవతెలంగాణ - ములుగు

రైతుల కల్లాల్లో బస్తాల్లో నింపి ఉన్న ధాన్యాన్ని సకాలంలో సివిల్ సప్లై గోడౌన్లకు తరలించాలని ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ జిల్లా సివిల్ సప్లై అధికారి అరవింద్ రెడ్డిని గురువారం ఆదేశించారు. ఏటూర్‌నాగారం మండల పర్యటనలో ఉన్న ఆయనకు స్థానిక రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో పడుతున్న ఇబ్బందుల గురించి వివరించారు. స్పందించిన ఆయన జిల్లా సివిల్ సప్లై అధికారికి ఫోన్ చేసి మాట్లాడారు. అసలు సివిల్ సప్లై అధికారులు ఏం చేస్తున్నారని, అకాల వర్షాలు సంభవిస్తే ధాన్యం పరిస్థితి ఏంటని, ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లర్ల పై వస్తున్న అభియోగాల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లర్లు చేతివాటం ప్రదర్శిస్తే ఉపేక్షించొద్దన్నారు. తరుగు పేరుతో ఇబ్బందులు పెట్టొద్దన్నారు. రామన్న గూడెం, ఏటూర్‌నాగారం రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ధాన్యం తరుగు విషయంలో ఫిర్యాదులొస్తే సంబంధించిన టిఎల్‌లను అక్కడకు పంపించి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని, ఇబ్బందులు కలగకుండా చూసే బాధ్యత తమదని జిల్లా సివిల్ సప్లై అధికారి అరవింద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలలో మండల అధ్యక్షులు గడదాస్ సునీల్ కుమార్, జిల్లా కోఆప్షన్ ఎండి వలియాబి సలీం, జిల్లా రైతు బంధు అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, ఎంపీపీ అంతటి విజయ నాగరాజు,సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, మైనార్టీ సెల్ ఇన్‌చార్జి ఎండి ఖాజా పాషా, కుమ్మరి చంద్రబాబు,అల్లి శ్రీనివాస్, రామన్నగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు నాగరాజు, సర్పంచ్ దొడ్డ కష్ణ,ఎక్కడి కోటయ్యపల్ల రఘు, తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్టాపనలో జీఎస్సార్

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని వెలిశాల గ్రామంలో నిర్వహిస్తున్న ఆంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్టాపన కార్యక్రమంలో గురువారం టీపీసీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండి సంతోషంగా ఉండాలని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు గండ్ర సత్యనారాయణ రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు బండి రవీందర్, దామరవెల్లి నారాయణరావు, బండి రామకష్ణ, తీగల సంపత్, అందే బోధలు,కొండేటి పోశాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని గోవిందరావుపేట వన్ అంగన్వాడీ కేంద్రంలో గురువారం మాదరబోయిన దీక్షిత్ తల్లి సంధ్యారాణి ఆధ్వర్యంలో దీక్షిత్ కు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అంగన్వాడీ టీచర్ ఎం విజయలక్ష్మి తెలిపారు. మాలగడ్డ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జక్కు మన్నెమ్మ ఉపాధ్యాయులు సంతోశ్ కుమార్ హాజరై బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లులకు సూచించారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సకల సౌకర్యాలతో ఆంగ్ల మాధ్యమంతో బోధన సాగిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పలువురు గర్భిణీలు, తల్లులు, పిల్లలు అంగన్వాడీ ఆయా, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు,గర్భిణీలకు పౌష్టికాహారం లభిస్తుందని దీనిని చిన్నారులు,గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని కొండంపేట సర్పంచ్ అడ్డూరి కుమార స్వామి, ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ సూచించారు. మూడేళ్ళు దాటిన చిన్నారులను అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా మహాదేవ్‌పూర్ సిడిపిఓ రాధిక, సూపర్ వైజర్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని కొండంపేట అంగన్‌వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా మండల డూపర్ వేజర్ సరస్వతి హాజరై ప్రజాప్రతినిధులతో కలిసి చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రసాన్న కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు, చిన్నారులతో వాడవాడకు ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, సూపర్‌వైజర్ మాట్లాడారు మూడు సంవత్సరాలు దాటిన చిన్నారులను అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పిస్తే ఎల్ కేజీ,యూకేజీ పిల్లలకు నేర్పించే చదువుతోపాటు శారీరక అబివృద్ధికి ప్రతిరోజు పాలు, గుడ్లు,ఆకు కూరలతో భోజనం పెట్టి పిల్లల బరువులు చూసి వారి పోషణ స్థాయిని తల్లులకు తెలియజేస్తారని చెప్పారు. ఆటలపాటలు నేర్పించడంతో శారీరక, మానసిక, సాంఘిక మనోవికాసం కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు.

10న జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా న్యాయమూర్తి పివిపి లలితా శివజ్యోతి

నవతెలంగాణ- ములుగు

ఈ నెల 10న జిల్లా కోర్టులో జరిటే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా న్యాయమూర్తి పివిపి లలితా శివ జ్యోతి పిలుపునిచ్చారు. ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్‌ను ములుగు జిల్లా కోర్టులో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి మాధవితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో లలితాశివజ్యోతి మాట్లాడారు. కక్షిదారులు వీలును బట్టి వారి కేసులను రాజీ కుదుర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు,



వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు,ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ-ఛాలన్ కేసులు, ప్రీ- లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు హాజరై కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలిపారు. ఇప్పటికే సంబంధిత అధికారులతో వేరు వేరు సమావేశాలు నిర్వహించి, అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటివరకు ములుగు జిల్లా వ్యాప్తంగా గుర్తించబడిన కేసులలో మొత్తం189 పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇప్పటి వరకు 189 కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు. కేసులను పరిష్కరించుటకు 4 బెంచీలను ఏర్పాటు చేయడము జరిగిందన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో ములుగు జిల్లా పోలీస్ అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు, న్యాయవాదుల పాత్ర, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర అనిర్వచనీయమన్నారు. ఏదేని న్యాయ సహాయం కోసం న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి ఉచిత న్యాయ సలహాలు పొందొచ్చన్నారు.

శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు



నవతెలంగాణ-దామెర

మండలంలోని లాదెళ్లలో బుధవారం జరిగిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ పున:ప్రారంభోత్సవంలో డాక్టర్ పెసర్‌విజయచందర్‌రెడ్డి సుధీష్ణ దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవం, హోమం అంగరంగ వైభవంగా జరిగినది అనంతరం వెంకటేశ్వరస్వామి గరుడవిగ్రహం, ఉత్సవ విగ్రహాలను ప్రతిష్టాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాదెళ్ల గ్రామానికి వెంకటేశ్వర స్వామి ఆలయ పునః నిర్మాణ దాతగా సేవ చేసే భాగ్యం కలిగినందులకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెసర మైపాల్ రెడ్డి ,పెసరు నరసింహారెడ్డి, ప్రదీప్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కుక్క శ్రావన్య అనిల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

భూమిని దళితులకే కేటాయించాలని వినతి




నవతెలంగాణ-కాజీపేట

మండలంలోని కడిపికొండగ్రామశివారులో సర్వేనం.366లోని 32 ఎకరాల భూమి గ్రామ దళితులకు సంబంధించిందని, అట్టి భూమి ని కొంతమంది వ్యక్తులు కాజేయాలని చూస్తున్నారని దళితుల భూమిని దళితులకే కేటాయించి పట్టాలుఅందించాలని కోరుతూ శుక్రవారం గ్రామస్తులు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్, వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరిదయాకర్‌లను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

వరంగల్ ఏసీపీ బోనాల కిషన్



నవతెలంగాణ-కాశిబుగ్గ


వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినం దనీయమని వరంగల్ ఏసిపి బోనాల కిషన్ అన్నారు. లక్ష్మీ గణపతి సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో కాశిబుగ్గలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద గురువారం మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన ఏసీపీ కిషన్ బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీగణపతి సహకార పరపతిసంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి 52 రోజులుగా మజ్జిగపంపిణీ చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు.అనంతరం మజ్జిగదాతలు సాంబారిమల్లేశం (చిర్స్ ట్రైలర్), మండల చంద్రశేఖర్ (కరుణశ్రీ క్లాత్ స్టోర్)లను ఏసీపీ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇంతేజార్‌గంజ్, మట్టెవాడ సీఐలు మల్లేష్‌యాదవ్, వెంకటేశ్వర్లు, పరపతి సంఘం ప్రతినిధులు వంగరి రాంప్రసాద్, వేములనాగరాజు, దాసి శివకృష్ణ, వంగరి రవి, బండారి రాజే శ్వరరావు, దుస్సా కృష్ణ, మామిడాల సతీష్, నాగరాజు, రాజేష్, నగేష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

రుణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులవత్తులను కాపాడుటకు వారిని ప్రోత్సహించడానికి రూ.1లక్ష రుణ సదుపాయాన్ని అందించడానికి సన్నద్ధమైందని అట్టి అవకాశాన్ని మండలంలోని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు తెలిపారు. మండలానికి చెందిన మంగళి, చాకలి, ఉప్పర, కుమ్మరి, అవుసల,కంసాలి,వడ్రంగి,వడ్డెర, కమ్మరి,కంచరి,మేధర,మేర,కృష్ణబలిజ, పూస,ఆరె కటిక, ఎంబీసీ,కులాల సోదర,సోదరీమణులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే లక్ష రూపాయల రుణం కోసం ఆన్‌లైన్ సెంటర్లలో, మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని వారిని కోరారు. కులవృత్తుల రుణం కోసం దరఖాస్తు చేసుకున్న మండల ప్రజలకు రుణం అందించే విధంగా స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషి చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని మండల ప్రజలను వారు కోరారు.

కనీస వేతనాలు అమలు చేయండి



నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యవసాయమార్కెట్‌లలో పనిచేస్తున్న సెక్యూరిటీగార్డులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్యూరిటీ యూనియన్ అధ్యక్షుడు మాసాని భాస్కర్ కోరారు. గురువారం యూనియన్ ప్రతినిధులు వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి, ఉన్నతశ్రేణి కార్యదర్శి బివి.రాహుల్‌లను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్షుడు మాసాని భాస్కర్ మాట్లాడుతూ జీవో నెంబర్ 21 గెజిట్స్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని, ఏజెన్సీలను రద్దుచేసి మార్కెట్ కమిటీల ద్వారానే ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సబ్బు రాజేందర్, కోశాధికారి చందనాల రాము, జిల్లా అధ్యక్షుడు సింగారపు యాకయ్య ఉపాధ్యక్షుడు సందీప్ కుమార్, సహాయ కార్యదర్శి చిర్ర యాకూబ్, ముఖ్య సలహాదారులు నర్సయ్య, రవీందర్, యాదగిరి, యాకూబ్ పాషా, శ్రీనివాస్, నజీరుద్దీన్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

గొంతు వాపు వ్యాధి నివారణ టీకాలు



నవతెలంగాణ-నడికూడ


మండలంలోని కౌకొండలో పశువులలో వ్యాపించే గొంతు వాపు నివారణ ఉచిత టీకాలను గురువారం మండల పశువైద్యాధికారి ఎస్.బాలకృష్ణతో కలిసి సర్పంచ్ మేకల రమేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ పశువులకు తీవ్రమైన జ్వరం, మేత సరిగా మేయకపోవడం, గొంతు వాపు వంటి లక్షణాలు కనబడి పశువు బాగా నీరసించి పోతుందని దీంతో కొద్ది పశువులలో మరణాలు కూడా సంభవించ వచ్చునని తెలిపారు. రైతులు సకాలం లో పశువులకు ఈ వ్యాధి నివారణ టీకాలు వేయించి నట్లయితే ఈ వ్యాధి నుండి పశువులను రక్షించుకోవచ్చునని అన్నారు. కావున ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని తెలిపారు. ఈ టీకాల కార్యక్రమంలో 232 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది కల్పన, అశోక్, సుమలత రైతులు పాల్గొన్నారు.

నేడు జెడ్పీ చైర్‌పర్సన్ పర్యటన

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం తెలంగాణ సంక్షేమ సంబరాలు, లబ్ధిదారులతో సభలు కార్యక్రమంలో వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొంటారని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, బీసీ కార్పొరేషన్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.


మల్లికార్జున గోశాల ఆధ్వర్యంలో లేగ దూడలు పంపిణీ



నవతెలంగాణ-ఐనవోలు

మల్లికార్జున గోశాలఆధ్వర్యంలో పెరుమాండ్ల గూడెం లో లేగ దూడలు పంపిణీ కార్యక్రమను నిర్వహించిన సందర్భంగా తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతలమీదుగా 10 మంది రైతులకు లేగదూడలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పార్టీ నుంచి కనీసం ఐదు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లను గో రక్షకులకు కేటాయించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ కోట నుండి గో రక్షకులకు ఎమ్మెల్సీ గా నియమించాలన్నారు. తెలంగాణ గోశాల రాష్ట్ర అధ్యక్షులు గాడి పెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కొద్దిరోజుల్లో బక్రీదు ఉందని పశు సంపదను అక్రమంగా కబేలాలకు తరలించి పశు సంపదను అంతమొందిస్తారని ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, రైతులు ఎవరైనా పశువులను కబేలాలకు తరలించినట్లు గోశాల ఫెడరేషన్‌కు తెలియజేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాన్నారు. ఈ కార్యక్రమంలో గోశాల ప్రతినిధులు యాదగిరి, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్ళపల్లి చందర్‌రావు, పాపారావు, ఆఫీస్ సూపరింటెంట్ దుర్గం రోజా, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.


యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా దేవరాజ్



నవతెలంగాణ-పర్వతగిరి

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా మండలంలోని మూడెత్తుల తండాకు చెందిన మూడు దేవరాజ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా దేవరాజ్ గురువారం ఏనుగల్లు లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనను నియమించుటకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, వర్ధన్నపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు సాంబరాజు, పిట్టల లోకేష్, శ్రీనివాస్ తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పేదల కోసం పోరాడిన యోధుడు భగవాన్‌దాస్ : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ

పేదల బాగు కోసం జీవితాంతం పోరాడిన యోధుడు భగవాన్ దాస్ అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం సీనియర్ కమ్యూనిస్టు నాయకులు బీఆర్ భగవాన్ దాస్ 93వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ అశోక జంక్షన్ లోని భగవాన్ దాస్ విగ్రహానికి చీఫ్‌విప్ వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ వరంగల్ నగరంలో సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికుల హక్కుల కోసం బీఆర్.భగవాన్‌దాస్ పోరాడారని కొనియాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు కోచ్‌ఫ్యాక్టరీ, ఇతర పరిశ్రమలసాధనకు, నగరానికి తాగునీటి కోసం ఆయన పోరాడారని గుర్తుచేశారు. ఆనాడు భగవాన్‌దాస్ స్థాపించిన గుడిసెలకాలనీలో పేదలకు నేడు సీఎం కేసీఆర్ సహకారంతో ఇళ్ల పట్టాలు అందించి పేదలకలను సాకారం చేస్తున్నామని చెప్పారు. పట్టాలు ఇచ్చేక్రమంలో ఎంతోమంది పేదలు భగవాన్ దాస్‌ను స్మరించుకుంటున్నారని తెలిపారు.

బీఆర్ భగవాన్‌దాస్ స్ఫూర్తితో మిగిలిన గుడిసెవాసులందరికీ త్వరలోనే పట్టాలు అందిస్తామని చెప్పారు.ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బస్వరాజు సారయ్య మాట్లాడుతూ వరంగల్ నగర ప్రజలకు తాగు నీటి కోసం భగవాన్‌దాస్ ఆనాటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా అఖిలపక్షాలను కలుపుకుని వరంగల్ బంద్‌కు పిలుపునిచ్చారని దాంతో తాగునీటి సమస్య పరిష్కారమైందని గుర్తు చేశారు. పార్టీలు, సిద్ధాంతాలు వేరైనా భగవాన్‌దాస్ సూచించిన మార్గంలోనే నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసమస్యలను పరిష్కరిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ రాజ్ సిద్ధార్థ, బీఆర్.లెనిన్, కార్పొరేటర్‌లు వీరగంటి రవీందర్, మిర్యాల్‌కార్ దేవేందర్, రావుల కిషన్, టీయూడబ్ల్యూజే ప్రధాన జిల్లా కార్యదర్శి తోట సుధాకర్, అయిప్సో జిల్లా ప్రధాన కార్యదర్శి నేదునూరి శ్రీహరి, సీపీఐ నాయకులు ఎన్.రాజమౌళి,కొట్టెపాక రవి, మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్, కండె నర్సయ్య, రమేష్ దేవా, జితేందర్, సంజయ్, క్రిష్ణ మూర్తి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వాహన మరమ్మతులలో జాప్యం తగదు : జీడబ్ల్యుఎంసీ కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

వాహన మరమ్మత్తులలో జాప్యం లేకుండా చూడాలని బల్దియా కమీషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బాలసముద్రంలో బల్దియాచే నిర్వహించబడుతున్న వేహికిల్ షెడ్‌ను కమీషనర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వివిధ కారణాలతో మరమ్మతుల కోసం షెడ్డుకు వచ్చే వాహనాలను త్వరగా పూర్తి చేసి పంపించాలని వాహన మరమ్మత్తులో జాప్యం వల్ల శానిటేషన్‌పై తీవ్ర ప్రభావం ఉంటుందన్నారు. రిపేర్‌ల కోసం వచ్చే వాహనాల సమాచారాన్ని రిజిష్టర్‌లో క్రమం తప్పకుండా నమోదు చేయాలని, మరమ్మత్తుల నమోదు, కొనసాగుతున్న రిపేర్ సంబంధ సమాచారాన్ని నమోదు చేసి చూపే చార్ట్‌ను ప్రదర్శించాలని కమీషనర్ అధికారులకు సూచించారు. అనంతరం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న చెరువుల పండగ ఏర్పాట్లను భద్రకాళి బండ్, ఉర్సురంగలీల మైదానం వద్ద పరిశీలించి, సమర్థవంతంగా ఏర్పాట్లు చేయుటకు అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్‌యాదవ్, ఇంచార్జి అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎస్ఈ కృష్ణరావు. ప్రవీణ్ చంద్ర, కుడా సీపీఓ అజిత్‌రెడ్డి, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సీహెచ్ఓ శ్రీనివాసరావు, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఈఈలు రాజయ్య,సంజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు .

బ్రిజ్‌భూషణ్‌ను తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలి : సీఐటీయూ



నవతెలంగాణా-మట్టెవాడ

భారత మహిళ మల్లయోధులు తమపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వరల్డ్ రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌ను అరెస్టు చేసి న్యాయం చేయాలని ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు తెలుపుతున్న వారికి న్యాయం చేయడంలేదని మహిళ రెజ్లింగ్‌లకు మద్దతుగా వరంగల్ జిల్లా కరీమాబాద్ ఏరియా సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో కరీమాబాద్ ఎస్‌బీఐ జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రెజ్లర్లకు సంఘీ భావంగా, కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెరరామస్వామి హాజరై మాట్లాడుతూ ఢిల్లీలో రెజ్లర్లు చాలాకాలంగా ధర్నాలు చేస్తున్న ఇప్పటివరకు న్యాయంజరగలేదన్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడాకార్యక్రమాలలో సిద్ధమవుతున్న తరుణంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులు స్వేచ్ఛగా ఉన్నప్పుడు నిరసనలు తప్ప మరో ప్రత్యామ్నాయం లేక మహిళ మల్లయోధులు ఆందోళన బాటపడ్డారన్నారు. నెలలుగా ఆందోళన చేస్తున్న రెజ్లర్లకు న్యాయం దక్కడం లేదని ఈ విషయంలో కేంద్ర క్రీడా మంత్రి అనురాగ్‌ఠాగూర్ ఈ విషయంలో జోక్యం చేసుకోవాలన్నారు.విచారణ కమిటీసమ ర్పించిన నివేదికను కూడా బహిర్గతం చేయలేదు అని అన్నారు. రెజర్లు క్రీడారంగాలపై బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషన్‌పై నరేంద్రమోడీ ప్రజా వ్యతిరేకత విధానాలు నశించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దళితమహిళలపై కార్మికులపై హత్యలు, అత్యాచారాలు, దాడులు పెరుగుతున్నా బీజేపీనిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇలాంటి దాడులు చేసినవారిని తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దళిత మహిళల పట్ల, కార్మికుల పట్ల సీఐటీయూ అండగా నిలబడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ గున్నాలప్రభాకర్, మూడేళ్ల ఉపేందర్, అప్పాజీవాణి, ఏరియా కమిటీ మాదాసి దివ్య, మేకల సరిత,జుబేదా, సూర య్య, యాకూబ్‌పాషా, ఇస్మాయిల్,మాశుబి,మహెబూబ్,కిరణ్,సదానందం, రాజు, మురళి, రాఘవులు, లక్ష్మి, ఎల్లమ్మ, స్వరూ ప, రహీమ, విజయ, స్వప్న, పద్మలు పాల్గొన్నారు.

పాడి పంటలతో విలసిల్లుతున్న గ్రామాలు : వొడితెల



నవతెలంగాణ-ఎల్కతుర్తి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని దామెర, చింతలపల్లి, ఎల్కతుర్తి, గోపాల్పూర్, గ్రామాల చెరువు కట్టలపై కట్ట మైసమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ,జెడ్పి చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్‌లు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో భారీ వర్షాలకు చెరువు కట్టలు తెగి చుక్క నీరు ఉండేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ కాకతీయ లో భాగంగా, ప్రతి చెరువును పూడికతీత పనుల్లో భాగంగా కట్టనిర్మాణం చేసుకున్నామను తెలిపారు. 10 సంవత్సరాల కాలంలో ఏఒక్క చెరువు గండిపడలేదని గుర్తుచేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మెట్ట ప్రాంతాలైన, ఈ నాలుగు గ్రామాలు పంటలు సరిగా పండక పోయేవన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వర్షాలు పడి చెరువును పూర్తిగా నిండుకొని, ధర్మసాగర్‌లోని దేవాదాల రిజర్వాయర్ ద్వారా చెరువుల నింపి రెండు పంటలు సమృద్ధిగాపండేలా చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. అదేవిధంగా మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లల పంపిణీ చేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడ్డామన్నారు. స్వతంత్రంగా వాళ్ళ భవన నిర్మాణం కోసం నిర్మా నిధులు మంజూరు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, ఎంపీటీసీల ఫురం అధ్యక్షుడు కడారి రాజు ,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్య గౌడ్ , దామర సర్పంచ్ చల్లా రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు రజిని వెంకన్న, ఆదాం, చింతలపల్లి సర్పంచ్ కుడితాడి అనిత రాజు ,ఎంపీటీసీ బొంకూరి రజిత రవీందర్, గోపాల్పూర్ సర్పంచ్ మాసిపెద్ది భాస్కరరావు, ఎంపీటీస యశోద రాజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటితో కళకళలాడుతున్నతెలంగాణ : జెడ్పీ చైర్‌పర్సన్



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాకతీయ కాలంలో నిర్మించిన చెరువులను అభివృద్ధి చేయడానికి మిషన్ కాకతీయ పథకం ప్రవేశపెట్టి చెరువులను పునరుద్ధరణ చేసిందని వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని ప్రగతి సింగారం, శాయంపేట గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమం గురువారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్‌పర్సన్ పాల్గొని గ్రామం మహిళలతో కలిసి బతుకమ్మ, బోనాలతో ర్యాలీగా వచ్చి కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో చెరువులు, కాలువలు సాగునీటితో కళకళలాడుతున్నాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46వేలపైగా చెరువులను మిషన్ కాకతీయ పథకంలో పునరుద్ధరించినట్లు తెలిపారు. దీంతో చెరువులలో నీటి నిలువ సామర్థ్యం కలిగిందన్నారు. ఆయకట్టు విస్తీర్ణం పెరిగి రైతుల కండ్లల్లో ఆనందం చూస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్‌ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, సర్పంచులు పోతు సుమలత రమణారెడ్డి, కందగట్ల రవి, ఉప సర్పంచ్ సుమన్, నాయకులు , కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చెరువుల పునరుద్ధరణతో రైతులకు సాగునీరు

జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావనంతరం ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, ఎస్సారెస్పీ పునర్నిర్మాణం, మిషన్ కాకతీయ ద్వారా చెరువులలో పూడిక తీయించడం లాంటి కార్యక్రమాల వల్ల రైతులకు సకాలంలో సాగునీరు అందుతుందని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఖిలా వరంగల్ లోని గుండు చెరువు వద్ద చెరువుల పండగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కట్ట మైసమ్మ వద్ద వేద పండితులతో పూజలు నిర్వహించారు. అనంతరం వరంగల్ ఆర్డీవో మహేందర్ జి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని మాట్లాడుతూ 2014 నుండి ఇప్పటివరకు సాగునీటి రంగంలో ఎంతో అభివద్ది సాధించామని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల భూగర్భ జలాలు అభివద్ది చెంది నీరు అందుబాటులోకి వచ్చాయన్నారు. తద్వారా రైతులే కాకుండా చెరువులపై ఆధారపడి జీవించే కులవత్తుల వారు కూడా సంతోషంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బోగి సువర్ణ సురేష్, ఉమా దామోదర్, కీలా వరంగల్ తహసీల్దార్ ఫణిందర్, నీటి పారుదల శాఖ డిఈ మధుసూదన్ రెడ్డి, మిల్స్ కాలనీ సీఐ శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం నాయకులు బయ్య స్వామి, సిరబోయిన విజయ్, ఉమేష్, బిల్లా రవి, వాసుదేవ్, ధర్మరాజు, హరేందర్, అమర్, రాజేష్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సాముహిక అక్షరభ్యాసం



నవతెలంగాణ-సుబేదారి

అంగన్వాడీ సెంటర్‌లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.వనజాదేవి తెలిపారు. గురువారం 49 డివిజన్ పరిధిలో అంగన్‌వాడి కేంద్రంలో సూపర్‌వైజర్ వనజాదేవి ఆధ్వర్యంలో మూడేళ్లు నిండిన చిన్నారులకి సాముహిక అక్షరాభ్యాసం చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఏఎల్ఎంఎస్ మెంటర్స్, ఆశా కార్యకర్త,అంగన్ వాడీ టీచర్లు రమాదేవి, అరుణ,వాణి,ఎం. కవిత, సిహెచ్.కవిత, సూర్య కళ ,కళావతి , రజిత, మధునా భాయి, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా మండల కేంద్రం వేలేరులోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో సిఆర్‌పీమొగిలిచెర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు లీలారాణి, సుజాత, అంగన్వాడి టీచర్లు రమాదేవి, కవిత, రాధ, సాంబలక్ష్మి, ఆయాలు, గ్రామస్తులు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

కనీస మరమ్మత్తులు చేయకుండా చెరువుల దినోత్సవం జరపడం సిగ్గుచేటు



నవతెలంగాణ-శాయంపేట

శిథిలావస్థకు చేరుకున్న చెరువులను కనీసం మరమ్మతులు చేయకుండా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని చెరువుల దినోత్సవం జరపడం సిగ్గుచేటని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చి రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. మండలంలోని జోగంపల్లి శివారులోని చలివాగు ప్రాజెక్టును, శిథిలావస్థలో ఉన్న తూము, లైనింగ్ కోల్పోయిన కాలువలు, చెరువు కట్టను గురువారం కాంగ్రెస్ మండల నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ గత 9 ఏళ్లు అధికా రంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వం మూడు మండలాలకు సాగు, తాగునీరు అందిస్తున్న చలివాగు ప్రాజెక్టు ఆధునీకరణకు కనీస నిధులు కేటాయించి అభివృద్ధి చేయకుండా, నీటి దినోత్సవం జరుపుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. గత రెండు పర్యాయాలు స్థానిక ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తూ అధికార పార్టీలో ఉండి కూడా ఎలాంటి నిధులు కేటాయించలేదని, ప్రాజెక్టును అభివద్ధి చేయలేని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి ప్రతి సమావేశంలో కాలేశ్వరం ప్రాజెక్టు గురించి గొప్పలు చెప్తున్నారని అన్నారు.

శాయంపేట మండలంలోని చలివాగు ప్రాజెక్టు గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ఒకపక్క రైతులు కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం, మొక్కజొన్నలు విక్రయించడానికి తీసుకెళ్లగా, వాటిని కొనేవారు లేక అకాల వర్షాలతో ఆగమాగం అవుతుంటే, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు వారిని పట్టించుకోకుండా దశాబ్ది ఉత్సవాల పేరుతో రాజకీయం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఇకనైనా మండలంలోని చెరువులకు, చలివాగు ప్రాజెక్టుకు నిధులు కేటాయించి కనీస మరమ్మత్తులు చేయాలని, అప్పుడు సాగునీటి దినోత్సవం జరుపుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి వలి హైదర్, సుకుమార్, సదానందం, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రాజేందర్, కుమారస్వామి, సారంగం, చంద్రమోహన్, కోర్నేలు పాల్గొన్నారు.

10న నేషనల్ లోక్ అదాలత్

నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో గల కేసులకు సంబంధించి రాజీ పడదలచిన వారు ఈనెల 10వ తారీఖున నేషనల్ లోక్ అదాలత్ కోర్టులో ఉన్నందున రాజీ పడదలచిన కక్షదారులు ఇరువురు తన యొక్క ఆధార్ కార్డు తీసుకుని దామెర పోలీస్ స్టేషన్లో సంప్రదించవలసిందిగా ఎస్ఐ.బి రాజేందర్ కోరారు.

ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి



నవతెలంగాణ-పెద్దవంగర

బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, బలోపేతం చే యాలని మోత్య తండా సర్పంచ్ ధరావత్ భీమానాయక్ అన్నారు. గురువారం మండలంలోని మోత్య తండా, ఉప్పరగూడెం గ్రామాల్లో బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ సర్కారు పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని పే ర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశా లల్లో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు సురేష్, చిరంజీవిలు పాల్గొన్నారు.

10న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సీనియర్ సివిల్ జడ్జి ఎం.సరిత

నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 10న తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ అదాలతో కార్యక్రమం నిర్వహించబడుతుందని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఎం సరిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాతీయఅదాలత్ లో రాజకీయ అవకాశమున్న క్రిమినల్, సివిల్, చెక్ బౌన్స్, కుటుంబ తగాదా కేసులు, బ్యాంక్ రికవరీ, ఎక్సైజ్, ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించబడతాయని తెలిపారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను పరిష్కరించుకోవాలని ఆమె కోరారు. కేసులను పరిష్కరించుకోవడం ద్వారా ఎంతో విలువైన సమయాన్ని కాపాడుకోవచ్చని మరియు కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని ఆమె తెలిపారు.

సర్దార్ పాపన్న విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-బయ్యారం

రాచరికపు వ్యవస్థ నీడలో జ మీందార్లు, జాగీర్దాల అరాచకాల ను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడతను, దళిత, బ హుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గౌడ సంఘ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని సంత రోడ్ లో సర్దార్ సర్వాయి పాపన్న నూతన విగ్రహాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా గౌడ సంఘ కులస్థులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. . ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కడుపునొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని రేపోని గ్రామానికి చెందిన ఓ వివాహిత కడుపునొప్పి, కాలు మంటలు భరించలేక క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడింది. రేపోని గ్రామానికి చెందిన గుర్రాల లింగయ్య భార్య మంజుల (38) బుధవారం కడుపునొప్పి, కాలు మంటలు భరించలేక ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగగా కుటుంబీకులు గ్రహించి ఆమెను మహబూబాబాద్ జిల్లా ఏరియా హాస్పిటల్ కి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో గురువారం ఉదయం చనిపోయినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు. మతురాలి కొడుకు గుర్రం నితిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కొత్తగూడ

నేషనల్ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడ ఎస్సై నగేష్ సూచించారు. గురువారం ఆయన విలేకరుల సమావేశం లో మాట్లా డుతూ ఈనెల 10వ తేదీన నిర్వహిస్తున్న నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప లు రకాల పాత కేసులను పరిష్కరించుకొనేందుకు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణలు, సంఘటనల్లో కేసులు నమోదైనవి, ఇంతవరకు పరిష్కా రం కాని ఇతర కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇది మంచి అవకాశమ న్నారు. ఎవరూ ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరిం చుకుని స్నేహభావంతో మెలగడానికి ఈ లోక్ అదాలత్ ఎంతో దోహదపడు తుందన్నారు. ప్రతి ఒక్కరూ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవచ్చ న్నారు. ఈ లోకదాలత్‌లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకా శం ఉంటుందన్నారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దీనికోసం ఫిర్యాదుదారుడు, నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని పోలీసు స్టేషన్‌కి రావాల్సిందిగా కోరారు.

కాళేశ్వరం ప్రాజెక్టుతో చెరువులకు జలకళ



నవతెలంగాణ-పెద్దవంగర

కాళేశ్వరం ప్రాజెక్టుతో గ్రామా ల్లోని చెరువులు, కుంటలకు జల కల వచ్చిందని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరా మ్ జ్యోతిర్మయి సుధీర్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదా సుల రామచంద్రయ్య శర్మ అన్నా రు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం మం డల వ్యాప్తంగా 'ఊరూరా చెరువుల పండుగ' ను ఘనంగా నిర్వహించారు. చి ట్యాల, పెద్దవంగర గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, బతుకమ్మ, బోనాలతో వెళ్లి, కట్ట మైసమ్మ, గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లా డుతూ సీఎం కేసీఆర్ రైతుబాంధవుడు అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, సాగునీరు, పెట్టుబడి సాయం, రైతు బీమా వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలిచిందన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు ప్రత్యేక చొరవతో మండలంలోని అన్ని గ్రామాల్లోని చెరువులు, కుంటలను నింపి, రెండు పంటలకు సాగునీరు అందిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ప్రజలతో కలిసి నాయకులు సామూహిక భోజనాలు చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సై రాజు, ఎంపీఓ సత్యనారాయణ, ఏఎస్సై లు కుమారస్వామి, విజయ రాజు, సర్పంచ్ లక్ష్మి శర్మ ఎంపీటీసీ ఏదునూరి శ్రీనివాస్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



చిన్నగూడూరు : మండల వ్యాప్తంగా చెరువుల పండుగను గురువారం ఘనంగా జరుపుకు న్నారు. ఈసందర్భంగా పగిడిపల్లి గ్రామంలో సర్పంచ్ బానోత్ శిరీష మంగీలాల్ మాట్లాడుతూ 9 సం వత్సరంలోనే ముఖ్యమంత్రి కేసీ ఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రా ష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా తయారైందని అన్నారు. మిషన్ కాకతీయ పథ కంతో రాష్ట్రంలోనే చెరువులన్నీ ఎన్నడూ లేని విధంగా చెరువులు అన్ని నిండు కుండలా మారాయన్నారు.పంటలతో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలమైంద న్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీరయ్య, వార్డు సభ్యులు సింధుజ శ్రీపాల్, హైమావతి, మంగ్య నాయక్, వెంకన్న, రవి, నవీన్, ఉప్పలయ్య, బిక్షం, యాకన్న, శ్రీకాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో భాగస్వాములు కావాలి

హసన్‌పర్తి చెరువు పండుగలో కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రతీ ఒక్కరూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనాలని కలెక్టర్ సిక్తా పట్నా యక్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ హసన్ పర్తి పెద్ద చెరువు కట్టపై చెరువుల పండుగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల మహిళలు బతుకమ్మ, బోనాలతో తరలిరాగా కుల సంఘాల సభ్యులు కుల వత్తుల పనిముట్లతో హాజరై చెరువు పండుగ ఉత్సవాల్లో సంబరంగా పా ల్గొన్నారు. చెరువు పండుగ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎ మ్మెల్యే ఆరూరి రమేష్‌లు పెద్ద చెరువులో పసుపు, కుంకుమ, పూలు వేసి గంగమ్మ తల్లికి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలు ఒక్క తెలంగాణలో కొనసాగుతున్నాయని అన్నా రు. సీఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివద్ధి కోసమే నిరంతర కృషి చేస్తున్నారన్నారు. రైతు సంక్షేమం కోసం మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులను అభివృద్ధి చేయడమే కాకుండా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి చివరి ఆ యకట్టు రైతులకు సాగు నీరు అందించే బహత్తర కార్యక్రమాన్ని మీ కళ్ళ ముందు చూస్తున్నారన్నారు. అంతే కాకుండా నిరుపేద విద్యార్థులు, కార్మికులకు, కర్షకుల, ఉద్యోగ, నిరుద్యోగ యువత సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

ఈ సందర్భంగా సిరిసిల్ల కళాకారుల ఆటా, పాటా సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుషెట్టి శ్రీదర్, ఆత్మ హన్మకొండ జిల్లా చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, మార్కెట్ డైరెక్టర్లు సు రేందర్ రెడ్డి, రాజేశ్వర్, వారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి సం జీవ్, వివిధ కుల సంఘాల నాయకులు పిట్టల కుమారస్వామి, వల్లాల యాదగిరి, ఎలుకరాజు సదానందం, బిక్షపతి, కిరణ్, శ్రీకాంత్, మహిళా సంఘాల ప్రతిని ధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిషన్ కాకతీయతో చెరువులకు పూర్వవైభవం

ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి : పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు





నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తెలంగాణలోని వాతావరణం,భౌగోళిక పరిస్థితు లు, నీటి వనరుల లభ్యత, సామాజిక స్థితిగతులను బట్టి కొన్ని శతాబ్దాల క్రితం కాకతీయ రాజులు స్థానిక పరిస్థితులను గుర్తించి ఆనాడేగొలుసు కట్టు చెరువుల నిర్మాణం ద్వారా గ్రామాలను స్వయం సమృద్ధిగా తీర్చి దిద్దడమేకాక సమగ్ర అభివద్ధికి ఒక కేంద్రంగా గ్రా మాలను తయారు చేశారని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాజుల కా లంలోనే తెలంగాణలోచెరువులను నిర్మించి కాలు వ లు ఏర్పాటు చేయడం ద్వారా సాగునీటి తాగునీటి స మస్యలను శాశ్వతంగా పరిష్కరించారని, అయితే వా టిని ఉమ్మడి పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేసి, నిర్వీ ర్యం చేశారని ఆయన తెలిపారు.

తెలంగాణరాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత, సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఆనాటి చెరువులను తిరిగి పున రుద్ధరించడం ద్వారా పూర్వవైభవం తెచ్చారని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవా ల్లో భాగంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిం చిన చెరువుల పండుగ కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం లోని సోమవారం గుర్తూరు గ్రామాలలో నిర్వహించిన చెరువుల పండుగలో మం త్రి పాల్గొన్నారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం సోమవారం గుర్తూరు చెరువుల వద్ద మంత్రి చెరువుల పండుగ లో పాల్గొన్నారు. చెరువు కట్టల వద్ద కట్టమైసమ్మలకు పూజలు నిర్వహించారు. అనంతరం గంగమ్మ తల్లికి పూజలు చేసి ప్రజలతో పాటు కలిసితనకు ఘనంగా స్వాగతం పలికిన బతు కమ్మలను చెరువుల్లో వదిలారు.

పెద్ద వంగర మండలం గంట్ల కుంట లో కుంట కట్ట చెరువు, రంగాపురం గ్రామచెరువుల్లో జాలరుల తో కలిసి చేపలు పట్టారు. వారి బాగోగులు తెలుసు కున్నారు. అనంతర జనగామలో జరిగిన చేపల ఆహార పండుగలో పాల్గొన్నారు. చెరువుల వద్ద జరిగి న పండుగలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మా ట్లాడుతూ గతంలో నిర్లక్ష్యానికిగురైన చెరువుల న్నిం టిని సీఎం కెసిఆర్ మిషన్ కాకతీయ ద్వారా పునరు ద్ధరించి పూర్వవైభవం తెచ్చారని చెప్పారు. ఐదువేల కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలోని 46వేల చెరువులను బాగు చేయగా, ఉమ్మడి వరంగల్ జిల్లాలో 179 కోట్ల రూపాయల ఖర్చుతో 601 చెరువులను, పాలకుర్తి నియోజకవర్గంలో 61కోట్ల ఖర్చుతో 331 చెరువుల ను బాగు చేసినట్లు మంత్రి వివరించారు. దీనివల్ల 119 శాతం భూగర్భ జలాలు పెరిగాయని మంత్రి తెలిపారు. చెరువుల కింద 150శాతం పంటల సాగు బడి పెరిగిందని అలాగే దిగుబడి కూడా పెరిగిందని మంత్రి వివరించారు.

రైతులకు ఎదురు పెట్టుబడి ఇస్తూ అన్ని రకాల వ్యవసాయ రంగ అవసరాలు తీరుస్తూ, 24 గంటల కరెంటు ఉచితంగా అందిస్తూ, చివరకు పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ రైతాంగాన్ని పూర్తిగా ఆదుకొని రైతులు రాజుగా చూసే ప్రజల్ని సౌభాగ్యంగా తీర్చిదిద్దే కార్యక్రమాల్లో సీఎం కేసీఆర్ దిగ్విజయం సాధించా రని మంత్రి అన్నారు.పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల ను పూర్తి చేయడమే కాకుండా, కాలేశ్వరం లాంటి ప్రాజెక్టును రికార్డ్ టైంలో పూర్తిచేసి కోటి ఎకరాల మాగానగా తెలంగాణను తీర్చిదిద్దిన ఘనత సీఎం ది అని మంత్రి తెలిపారు. కాలేశ్వరం, దేవాదుల, ఎస్సా రెస్పీ నీటి ద్వారా ఆఖరి ఆయకట్టుకు సంబంధించిన చెరువులను కూడా నీటితో నింపిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. చెరువులు నిండడంతో పెరిగిన భూగర్భ జలాలు ప్రజల అవసరాలు తీరుస్తున్నాయి. చెరువుల్లో చేపలు వేయడంతో అనేకమందికి ఉపాధి లభిస్తున్నది. ఆరోగ్య కర చేపల ఆహారం అభిస్తున్నది. అని మంత్రి ఎర్రబెల్లి వివరించారు. తెలంగాణలో ప్రజలకు చెరువులే ఆదెరువు అని, ఈ విషయాన్ని గుర్తించి, మన స్థానిక అవసరాలకు తగ్గట్టుగా అనేక పథకాలు రూపొందించి, సబ్బండ వర్గాల సమగ్ర అభివద్ధి కోసం సీఎంకెసిఆర్ నిరంతరం శ్రమిస్తున్నా రు ఆయనకు అండగా ఉందాం. ఆయన మనకు అం డదండగా ఉంటారని మంత్రి ఎర్రబెల్లి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.70 ఏళ్ల దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపా లించిన కాంగ్రెస్, బీజేపీ లు నిజాయితీగా పరిపాలన చేసి ఉంటే, ఇవ్వాళ ఇలాంటి దుస్థితి వచ్చేది కాదని, సీఎం కెసిఆర్ ఇంతగా కష్టపడాల్సిన పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. కానీ అదే కాంగ్రెస్, బీజేపీ లు తెలం గాణలో అభివృద్ధిని అడ్డుకుంటూ, లేనిపోని హామీలు ఇస్తూ, ప్రజల్ని మోసం చేయడానికి మళ్ళీ వస్తున్నా రని విమర్శించారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం లో విస్తతంగా పర్యటిస్తూ, చెరువుల పండుగలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి అంజయ్య జడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, డైరెక్టర్ లింగన్న గౌడ్, స్థానిక సర్పంచ్ రవీంద్ర చారి, ఎంపీటీసీ మాధవి, బిఆర్‌ఎస్ యూత్ వింగ్ బాలకష్ణ, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, తహసిల్దార్ నాగేంద్రప్రసాద్, ఎంపీడీ వో కుమార్, శాఖల అధికారులు, గ్రామాల ప్రజలు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ కాలేజీ, స్కూల్స్ ఫీజుల దోపిడిని అరికట్టాలి

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సంతోష్

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లాలో ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల ఫీజుల దోపిడి పై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సంతోష్ అన్నారు. గురువారం తొర్రూర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ స్కూలు,కాలేజీలలో యాజమాన్యం తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తుంటే దీనిపై నియంత్రణ లేదా అని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాలలో అమాయకపు తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల కోసమని వీళ్ళ మాయ లో పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల నియంత్రణకై అనేక చట్టాలు ఉన్న విద్యాశాఖ అసమర్థత వల్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు లక్షల రూపాయలు ఫీజుల రూపంలో ప్రైవేటు విద్యాసంస్థలకు చేరుతున్నాయని అన్నారు. దీనిపై అన్ని విద్యార్థి సంఘాలతో ఐక్య ఉద్యమాలు నిర్వ స్తామని ఆయన తెలిపారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం బడిబాట పేరుతో ఉపాధ్యాయులను గ్రామాలలో ప్రజల వద్దకు తిప్పటం వధా ప్రయాస అని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో కనీస సౌకర్యాలు కల్పించకుండా అవసరమగు రూములు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పెంచకుండా ఎన్ని



బడిబాటలు చేసిన ఫలితం ఉండదని అన్నారు.పేదలకు విద్యనందించాలనే చిత్తశుద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటే ముందుగా ప్రభుత్వ విద్యాసంస్థలలో పేరుకుపోయిన అనేక సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి విద్యార్థుల తల్లిదండ్రులకు ఒక నమ్మకాన్ని, భరోసాను కల్పిస్తే తప్ప ఇది సాధ్యం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాజేందర్, సతీష్, శేఖర్, జస్వంత్, వీరన్న, రవి, వెంకన్న, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్‌పర్సన్



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని వివాహాలు, శుభకార్యాలలో గురువారం మ హబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందునాయక్ పాల్గొన్నారు. మం డలంలోని రామచంద్రాపు రం గ్రామంలో ఎంపిటిసి భూ క్యా లక్ష్మి ఆడపడుచు, గట్ల లక్ష్మ య్య కుమార్తె లలిత-విక్రాంత్ ల వివాహమునకు, బయ్యారం గట్టు ముసలమ్మ గుడిలో జరిగిన చాపల అడివయ్య-భూలక్ష్మిల మనవడు నరేష్ - వెన్నెల (కృష్ణవేణి)ల వివాహ మునకు, బాలాజీపేటలో బాలజీపేట వార్డు సభ్యులు లావుడ్య పద్మ-పెద్ద మురళి నాయక్‌ల కుమార్తె, పంచాయతీ కార్యదర్శి లావుడ్య పావని - శివ ప్రతాప్ నాయక్‌ల వివాహము నకు హాజరై నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గట్టు ముసలమ్మ ఆలయ ఆవరణలో గంధంపల్లి వాసి రాసమల్ల మహేష్ కుమారుల పుట్టు వెంట్రుకలు తీసే కార్యక్రమంనకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఎంపిటిసి భూక్యా లక్ష్మి, గట్ల గణేష్, బానోత్ భీమా, కష్ణ, నగేష్, బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ లో మంకీ, పంకి ప్లే జోన్ ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ దేశాయిపేట రోడ్డు సమీపంలో మంకీ ఫంకీ ప్లే జోన్ ఎదు మేట,హై స్కూల్ ను గురువారం చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్ ముఖ్య అతి థులుగా హాజరై ప్రారంభించిన అనంతరం చీఫ్ విప్ మాట్లాడుతూ పిల్లలు సెల్‌ఫోన్‌లను మాన్పించడానికి వాళ్ళ మానసిక శక్తిని పెంచడానికి ఇలాంటి ప్లే జోన్ స్కూల్‌చాలా అవసరం ఉందన్నారు. హైదరాబా దుకి పరిమితమైన ఇలాం టి ప్లే జోన్ స్కూల్ మొట్ట మొదటిసారిగా వరంగల్ కి రావడం చాలా సంతో షమన్నారు. వరంగల్ ప్రజలు ఇలాంటి ప్లే జోన్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వారి పిల్లల మానసిక ఎదుగుదలకు తోడ్పడాలని సూచించారు. అంతేకాకుండా ఈ ప్లే జోన్ కి అనుబంధంగా ప్లే స్కూల్ కూడా ఉండటం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఘనంగా ఊరురా చెరువు పండుగ



నవతెలంగాణ-గార్ల

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా వ దశాబ్ది ఉత్సవాల్లో భాగం గా ఊరూరా చెరువు పండుగ వేడుకలను మండల వ్యాప్తం గా అయ గ్రామ పంచాయ తీల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా గార్ల, మర్రిగూడెం, బు ద్ధారం, రాజు తండ, పుల్లూరు, బిఆర్ ఎస్ తండ, మద్దివంచ, పినిరెడ్డిగూడెం, గోపాలపురం, ముల్కనూరు, పోచారం, బాలాజీ తండా, చిన్న కిష్టాపురం, కోట్యా నాయక్ తండా, శేరిపురం, చిన్న బంజార, పెద్ద కిష్టాపురం, సీతంపేట,రాంపురం, సత్యనారాయణ పంచాయతీ కేంద్రాలలో చెరువు పండుగ వేడుకలలో భాగంగా మహిళలు బతుకమ్మ లతో ఆటలు, పాటలు పాడుతూ, డి జె పాటలతో నత్యాలు చేసి ఆయా పంచాయతీల్లో ఉన్న చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్‌లు అజ్మీర బన్సీ లాల్, భూక్య బుజ్జి, భూక్య కమిలి, భూక్య రాంబాయి,మాళోత్ జ్యోతి, బానోత్ ప్రవ ళిక, కుసిని బాబురావు, నూనావత్ జ్యోతి, భూక్య భారతీ,వట్టం జానకి రాణీ, భూక్య మోతీలాల్, రత్నావత్‌శంకర్, గంగావత్ రుక్మిణీ,బి.శ్రీను, డి.సక్రు, బి.ఉషా, జి.కుంతీ, బి.లావణ్య, జి.తారాబాయి, రాందాస్, ఎంపిటీసిల ఫోరం మండల అధ్యక్షుడు శీలం శెట్టి రమేష్,కో-అప్షన్ సభ్యులు ఎండి.ఖదీర్, ఎంపిటీసి లు, పురప్రముఖులు జి.లక్ష్మణ్ నాయక్,పి.రాధాకష్ణ,టి.విజయ్,మండల వ్యవసాయ అధికారి కె.రామారావు,ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు,అంగన్ వాడీ కార్యకర్త లు,ఆశ వర్కర్లు,మహిళలు తదితరులు ఉన్నారు.



గూడూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దశాబ్ది ఉత్సవా ల్లో భాగంగా గురువారం చెరువుల కట్టలపై చెరువుల పండుగ ఘనంగా నిర్వహిం చారు చెరువుల కట్టలపై మైస మ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాట పోతు లు కోసి పండుగ సంబరాలు జరుపుకున్నారు. తీగలవేణి,గూడూరు గ్రామాలలో నిర్వహించిన చెరువు కట్టలపై బతుకమ్మ కోలాటాల కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ హాజరయ్యారు మహిళలతో కోలాటం వేశారు మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శిలు వివిధ శాఖల సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

వివిధ గ్రామాలలో వేరువేరుగా జరిగిన కార్యక్రమాలలో ఆప్షన్ నెంబర్ ఎండి.కాసిం, టిఆర్‌ఎస్ పార్టీ మండల వేం వెంకటకష్టారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణ రావు, గూడూరు సర్పంచ్ నునావత్ రమేష్ , గూడూరు ఎంపీటీసీ కత్తి స్వామి, గూడూరు తహశీల్దార్ ఎం.అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, నీటిపారుదల శాఖ డి ఈ ఉపేందర్, ఏతఃలు శేఖర్, శ్రీదేవి, ఆయా గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అంగన్వాడి టీచర్లు , వైద్య సిబ్బంది , వెలుగు సిబ్బం ది మహిళలు బతుకమ్మలతో హాజరై పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లికి వీరాభిమాని..

ఈడీఆర్ హెయిర్ కటింగ్‌తో అభిమానం చాటుకున్న ప్రవీణ్



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌పై అభిమానంతో ఓ వీరాభిమాని ఈ డీఆర్ హెయిర్ కటింగ్ తో అబి మానం చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన చెరుకు ప్రవీణ్ మేస్త్రి పనులు చేసుకుంటూ జీవ నం సాగిస్తున్నా డు. ఆయనకు పాఠశాల స్థాయి నుంచే మంత్రి ఎర్రబెల్లి అంటే అమితమైన గౌరవం. పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పని చేస్తూ, పార్టీ కార్యక్ర మాల్లో చురుగ్గా పాల్గొంటు న్నారు. మంత్రి ఎర్రబెల్లిపై ప్రవీణ్ చూపిస్తున్న వీరాభి మానానికి మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ ముగ్ధుడయ్యాడు. ఎర్రబెల్లిపై అభిమానం పట్ల ప్రవీణ్‌ను అభినందించారు.

ఉత్సవాల పేరుతో కోట్ల రూపాయల దుర్వినియోగం

ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు రమేష్

నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు గడిచిన రెండుసార్లు ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రజల అవకాశం ఇస్తే ఇంతవరకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా త లంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వం కోట్ల రూపాయలను దుర్వినియోగం చేస్తుందని ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్య క్షుడు కమలాపురం రమేష్ మండిపడ్డారు.గురువారం ఆత్మకూరు మండల కేం ద్రంలో విలేకరుల సమావేశంలో కమలాపురం రమేష్ మాట్లాడుతూ ముఖ్య మం త్రి కెసిఆర్ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారాన్ని అనుభవిస్తూ ఎన్ని కల ముందు ఇచ్చిన హామీలైన రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ,ఉచిత ఎరువు లు, పంట నష్టపరిహారంవంటి హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని అ న్నారు. అసైన్డ్ భూముల పేరుతో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీల భూములు లాక్కుం టున్నారని దళితులకు మూడెకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి,దళిత బంధు అంటూ ఇప్పటికీ దళితులను మోసం చేస్తూనే ఉన్నారని అన్నారు.

నేడు రైతులు గ్రామాలకు పండించిన పంటలుకు దిగుబడి రాక మిల్లర్లు ధా న్యాన్ని కొనక సెంటర్లలో,కళ్ళల్లో, రోడ్లమీద కుప్పలు పోసుకొని ఉంటున్నారని.. ఎ మ్మెల్యేలు, నాయకులు కమిషన్ల కోసం రైస్ మిల్లులతో కుమ్మక్కై రైతులను కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ ప్రజలు, విద్యావం తు లు, ఉద్యోగులు నిరుద్యోగులు ఆలోచన చేసి వచ్చే ఎన్నికల్లో ఈ నియంత కేసీఆర్ కు ఓటమితో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

కాజీపేట అభివృద్ధిని మరిచిన ప్రభుత్వం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేటలో రైల్వే ప్రాజెక్టు ని ర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించకుండా నిర్లక్ష్యం వహి స్తుందని, కాజీపేట అభివృ ద్ధిపై స్థానిక శాసనసభ్యులు స్పందిం చడం లేదని హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షులు రావు పద్మ అన్నారు. కాజీపేట మడికొండ అయోధ్య పురం నందు ఏర్పాటు చేయనున్న పిఓహెచ్ రైల్వే పరిశ్రమ పనులను శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి రావు పద్మ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివద్ధికి సహకరిస్తు ప్రాజెక్టులను కేటాయిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించడంలో విఫలమవుతుందని, ఇక్కడ ఉన్న పరిశ్ర మలను మూసివేసి భూమిని బిఆర్‌ఎస్ నాయకులకు కట్టబెడుతున్నని,. కాజీపే ట మండలం అయోధ్యపురం గ్రామంలో నిర్మిస్తున్న పిఓహెచ్ పనులను పరిశీ లించి జరుగుతున్న పనుల గురుంచి రైల్వే అధికారులతో చర్చించడం జరిగింద న్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రైల్వే పరిశ్రమలు ఏర్పాటు అయితే వందలాదిమంది స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయని తెలిసిన కాజీపేట అభివద్ధిపై శాసనసభ్యులు స్పందన లేకుండా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిర్ర నర్సింగ్ గౌడ్, గుంటి కుమారస్వామి, చాంద్ పాషా, భగవాన్ ఉపాధ్యాయ, గందసిరి శ్రీకాంత్, అరణ్య రెడ్డి, పెసరు తిలక్, కమల్, ఐనోష్, సుంచు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు



నవతెలంగాణ-కాజీపేట

గీతా కార్మికులపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని, ప్రభు త్వం ప్రకటించిన బీసీ కులవత్తుల కొరకు కేటాయించిన లక్ష రూపా యల పథకంలో గౌడ బిడ్డలు, గీ తా కార్మికులు లేకపోవడం విచార కరమని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కల్లుగీతా కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్లుగీతకార్మిక సంఘం పోరాటంతో, మునుగోడు ఎన్నికల సమయంలో గౌడ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ ఇచ్చిన హామీలు గీతన్న బంధు, గీతన్న భీమా, గాయపడ్డ, మరణించిన గీతా కార్మికులకు తక్షణ ఎక్స్ గ్రేషియా, గీతా కార్మికులకు ద్విచక్ర వాహనాలు, వైన్ షాపులు గీతా కార్మికు సొసైటీలకు కేటాయించేల చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా ఇన్చార్జ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవో రవీందర్

నవతెలంగాణ-దామెర

దామెర మండల నూతన ఎంపీడీవోగా రవీందర్ పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. వేలేరు ఎంపీడీవోగా పనిచేసిన ఈయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఆయనకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

పెద్ద చెరువు వద్ద ఊరూరా చెరువు పండుగ



నవతెలంగాణ-బయ్యారం

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఊరూరా చెరువు పండగను పుర స్కరించుకుని బయ్యారం పెద్ద చెరువుకు ట్రాక్టర్ మీద ర్యాలీగా బయలుదేరి రాష్ట్ర గిరిజన స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ వేడుకలో పాల్గొన్నారు. చెరువు వరకు బతుకమ్మ, బోనాల ఊరేగింపుగా మంత్రి సత్యవతి రాథోడ్ చెరువు వద్దకు చేరుకున్నారు. అనంతరం కట్ట మైసమ్మ ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మహిళలతో కలసి బతుకమ్మ ఆడి పాడి మహిళలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్, జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎంపీపీ చేపూరి మౌనిక, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మండల వైస్ ఎంపీపీ తాత గణేష్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

నడికుడ : మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చెరువుల పండుగ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ల, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై చెరువు కట్టపై పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల సర్పంచులు గ్రామస్తులందరికి భోజన ఏర్పాట్లు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూయ రవీందర్, వైస్ ఎంపీపీ చందర్ కుమారస్వామి, బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, సర్పంచ్ లు తిప్పర్తి సాంబశివరెడ్డి, ఊర రవీందర్‌రావు, పాలకుర్తి సదానందం, సాదు నిర్మల సమ్మిరెడ్డి, మేకల రమేష్, రావుల సరిత రాజిరెడ్డి, పెండ్లి రాజు, బొట్ల సంధ్య రవి, భోగి శ్రీలత రవీందర్, గోల్కొండ ఉమాసదానందం, గూడెం కష్ణమూర్తి, నా మన సర్పంచులు ఎంపిటి సిలు, మేకల సతీష్, గుండెబోయిన లావణ్య, ఉప సర్పంచ్, అధికారులు, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది మహిళలు మహిళా సం ఘాల ప్రతినిధులు పోలీస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
శుక్రవారం 9 జూన్ 2023



ఊరురా ఘనంగా చెరువుల పండగ సంబరాలు

















నవతెలంగాణ-రాయపర్తి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చెరువుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని గ్రామ గ్రామాన చెరువుల వద్ద మహిళలు బోనాలు, బతుకమ్మలతో విచ్చేసి కోలాటాలాడారు. ప్రజలు గ్రామదేవతలకు మొక్కులు అప్పచెప్పారు. చెరువుల వద్ద విందు భోజనాలు చేశారు. ఈ సందర్భంగా పలు వురు నేతలు మాట్లాడుతూ నాడు ఆంధ్రా పాలనలో చెరువులు లేక ఊర్లన్నీ బోసిపోయేవి నెర్రలుబారిన చెరువులు వాన వస్తే తూటికాడలతో నిండిపోయేవి వేసవిలో నీరు లేక వెలవెల పోయేవి అన్నారు. ఇప్పుడు అవే చెరువులు రెండు పంటలకు సాగునీరు అందించి జలకళతో తళుక్కున మెరుస్తున్నాయి అని చెప్పారు. మండువేసవిలో సైతం నీరు పుష్కలంగా ఉండడంతో రెండు పంటలకు నీరు అందుతుందంటే అది తెలంగాణ సర్కారు పుణ్యమే అని కొనియాడారు. మిషన్ కాకతీయ పథకంలో భాగంగా ప్రతి గ్రామంలో చెరువులు, కుంటలను ఆధునీకరణ చేసి అటు వ్యవసాయానికి, ఇటు చేపల పెంపకానికి ఉపయోగపడేలా చేసింది తెలంగాణ సర్కారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఏ పిడి సంపత్ రావు, తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ కిషన్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ నాయక్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ సురేందర్ రావు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : తెలంగాణ దశాబ్ది వేడుకలలో భాగంగా ఊరూరా చెరువుల పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి.జనాభా ప్రతిపాదికనా ప్రభుత్వం గ్రామాలకు నిధులు కేటాయించడంతో గురువారం గ్రామాలు కార్యక్రమాల్లో నిమగ్నమైపోయాయి. ఆత్మకూరు మండల కేంద్రంలో పెద్ద చెరువు వద్ద ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి యాదగిరి,వార్డు సభ్యులతో, మత్స్యశాఖ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెంచికలపేటలో ఎంపీటీ చేతన్ రెడ్డి నాగయ్యపల్లి గ్రామంలో సర్పంచ్ మాదాసి రజిత రమేష్,కార్యదర్శి రాజేందర్,నీరుకుల్లా గ్రామంలో సర్పంచ్ వర్షం బలరాం ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు అర్షం వరుణ్ గాంధీ, కొత్తగట్టు గ్రామంలో సర్పంచ్ బొళ్ల నరేష్, కార్యదర్శి కళ్యాణి, కటాక్షపూర్ గ్రామంలో సర్పంచ్ మచ్చిగా యాదగిరి,చౌల్లపెళ్లి గ్రామంలో సర్పంచ్ కంచ రవి కుమార్, అక్కంపేట గ్రామంలో సర్పంచ్ విజయ అంశాల్ రెడ్డి,కార్యదర్శి సంపూర్ణ,అగ్రంపహాడ్ గ్రామంలో మాదాసి అన్నపూర్ణ రాజు, తిరుమలగిరి గ్రామంలో రంపిసా మనోహర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నెక్కొండ రూరల్ : మండలంలోని ఆయా గ్రామాలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చేపట్టిన ఊరూర చెరువుల పండుగ ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అలంఖానిపేట , రెడ్లవాడ, బల్లికొండ, సాయిరెడ్డి పల్లె , అప్పలావుపెట, వెంకటాపురం , తోపణపల్లి, కశ్నతండా మడపల్లి పెద్దకొర్పోలు, టేకులకుంట తండా, గ్రామాల్లో సర్పంచ్ల ఆధ్వర్యంలో ఘనంగా డీజే సాంగ్స్ బతుకమ్మ ,బోనాలతో చెరువుల వద్దకు తరలివెళ్లి ఆటపాటలతో ఆడి పాడి సందడి చేశారు.

వేలేరు : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సావాలలో బాగంగా మండలంలోని గ్రామాల ఊరచెరువుల వద్ద ఊరచెరువుల పండుగను ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో పల్లెప్రగతి ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో ఘణంగా నిర్వహించారు. గత రెండుసంవత్సరాలుగా రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన హరితాహారం వల్ల వర్షాలుపడి చెరువులు నిండుకుండలను తలపించాయి. వేసవి కాలంవల్ల చెరువులలో నీల్లు లేకుండా అయ్యాయని ఈ పరిస్తితులు ఇకపై ఉండవనే ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేసారు. ఊరచెరువుల పండుగలో పాల్గొన్న ప్రజల మనోగతం ఇలా ఉంది ఫిబ్రవరి 27 న ఎమ్మెల్సీ , రాష్ట్ర రైతు బందు సమితి అద్యక్షులు డా పల్లారాజేశ్వర్ రెడ్డి కృషితో రాష్ట్ర ఐటి, పురపాలక , పట్టణాభివద్ధిశాఖా మంత్రి కేటిఆర్ మండలంలో పర్యటించి పీచర క్రాస్ రోడ్డు వద్ద రూ.103 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న మూడు లిఫ్ట్ పైప్ లైన్ లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వేలేరు, ధర్మసాగర్, చిల్పూర్ మండలాల్లోని ఎగువ ప్రాంత గ్రామాలకు సాగునీరు అందించేందుకు రూ.103 కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ ప్రణాళికల్లో భాగంగా మొదటగా గండిరామారం రిజర్వాయర్ వద్ద పంప్ హౌస్ నిర్మాణంతో పాటు కన్నారం ట్యాంక్ వరకు పైప్ లైన్ నిర్మాణంతోపాటు కన్నారం వద్ద లిఫ్టు నిర్మాణం చేపట్టనున్నారు. కన్నారం, పీచర, మద్దెలగూడెం, కొండాపూర్,లింగంపల్లి, శ్రీపతిపల్లి, జనగామ జిల్లాలోని అబ్దుల్ నాగారం, నర్సాపురం, సోలిపురం, పోతారం, అంకుషాపురం కూటిగల్ లాంటి మొత్తం 14 గ్రామాల పరిధిలోని 3, 354 ఎకరాలకు రూ. 65 కోట్ల 54లక్షలతో సాగునీరు అందించే పైప్ లైన్ ఏర్పాటు చేయనున్నారు. రెండోది గుండ్లసాగరం రూ.9 కోట్ల 74లక్షలతో లిఫ్ట్ నిర్మాణం చేపట్టి పైపు లైన్ ద్వారా లోక్యతండా చెరువు నింపడం ద్వారా 1620 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ పైప్ లైన్ ద్వారా వేలేరు, శాలపల్లి, కమ్మరిపేట, బండతండా, మాటుతండా, చింతలతండా, ఎర్రబెల్లి, నారాయణగిరి, ముప్పారం గ్రామాల రైతులకు పైప్ లైన్ ద్వారా సాగునీరు అందుతుంది. మూడో లిఫ్ట్ ఉప్పుగల్-నష్కల్ రిజర్వాయర్ వద్ద పంప్ హౌజ్ నిర్మించి లిఫ్ట్ ద్వారా రూ.31 కోట్ల 48లక్షల తో 1820 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తైతే వేలేరు,ధర్మసాగర్, చిల్పూర్ ప్రాంతాల రైతుల సాగు నీటి సమస్య తీరుతుంది. వేల ఎకరాల బీడు భూమి సాగులోకి వచ్చే అవకాశం ఉంది. అలాగే గౌరెల్లి ప్రాజెక్ట్ పనులు పూర్తయితే హుస్నాబాద్ నియోజక వర్గంలోని ప్రతి చెరువు నిండే అవకాశం ఉంది. ఇవన్ని పనులు పూర్తికావాలని దశాబ్ది ఉత్సావాలలో బాగంగా మండలంలోని ప్రతి గ్రామ ఊరచెరువులవద్ద కట్టమైసమ్మలకు మొక్కులు సమర్పించి, పూజలు చేసి బతుకమ్మ ఆడి, బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో మండల గ్రామాల ప్రజా ప్రతినిథులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

నడికుడ : తెలంగాణ దశాబ్ది ఉత్సవ వేడుకలలో భాగంగా నడికూడ మండల కేంద్రంతో పాటు సర్వపూర్, కౌకొండ, ధర్మారం, చర్లపల్లి, పులిగిల్ల, ముస్త్యాలపల్లి, చౌటుపర్తి, వరికోల్, రాయపర్తి, నర్సకపల్లి, రామకష్టాపూర్, కంటత్మకూర్, గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో గురువారం పిల్లలకు అంగన్వాడి సూపర్వైజర్స్ రోజా రాణి, శ్రీదేవిల ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మిషన్ కాకతీయతో చెరువులకు పూర్వ వైభవం తీసుకొచ్చి, కాళేశ్వరంతో చెరువులను నింపి వ్యవసాయానికి సాగు నీరు, మత్స్యసంపద వద్ధికి కషి చేసిన గొప్ప నాయకుడు మన ముఖ్య మంత్రి కేసీఆర్ గారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం ఊరురా చెరువుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పర్వతగిరి మండలం అన్నారం పెద్ద చెరువు వద్ద సహపంక్తి భోజనాల కోసం వంటలను, అలాగే చౌటపల్లి ఊర చెరువు వద్ద మహిళలతో బతుకమ్మలు, బోనాల ఏర్పాట్లను ఎమ్మెల్యే అరూరి రమేష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. మండలం లోని వడ్లకొండ లో గురువారం స్థానిక సర్పంచ్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్ ఆధ్వర్యం లో ఘనంగా ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వుప్పలయ్యపంచాయతీ కార్యదర్శి సునీల్,నాయకులు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అన్ని గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ఊరుల చెరువుల పండుగ ఘనంగా నిర్వహించారు ముల్కనూరు మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహిళలు గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు బతుకమ్మల ను డప్పు చప్పులతో ఊరేగింపు చేశారు ఊరకుంట సమీపంలో బతుకమ్మ ఆడి ఉత్సవాలు ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జడ్పిటిసి వంగ రవి సర్పంచులు ఎంపీటీసీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖానాపురం : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం రోజు ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని 20 గ్రామాలకు గను 13 గ్రామాలలో నీటి సౌకర్యం ఉన్న చెరువుకుంటలను గుర్తించారు. మండలంలోని ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారులను నియమించి వారికి చెరువు పండుగ నిర్వహించే బాధ్యతలు అందించారు.చెరువు పండుగ కార్యక్రమం జరిగే ప్రదేశాలలో ప్రత్యేక రంగులవల్లితో ఆకర్షనీయంగా తీర్చిదిద్దారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చెరువు పండుగ కార్యక్రమం అన్ని గ్రామాలలో ఒక పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చింది. సాయంత్రం ఐదు గంటల నుండి డప్పు వాయిద్యాల మధ్య, డీజే సౌండ్స్ లతో ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాల నుండి ఏర్పాటుచేసిన చెరువు పండగ కార్యక్రమానికి రకరకాల పూలతో పేర్చిన బతుకమ్మతో భారీగా ప్రజలు తరలి వెళ్లారు. అనంతరం డప్పు వాయిద్యాల మధ్య డీజే సౌండ్ లతో మహిళలు కోలాటాలతో నత్యం చేశారు. చెరువు కట్టకు చేరుకున్న ప్రజలు బతుకమ్మలతో ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం చెరువులలో బతుకమ్మలు వేసి కట్టమీద ఉన్న దేవతలకు మొక్కులు అర్పించుకున్నారు. తన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సాగునీటి రంగంలో గత 2014 సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పలు అభివద్ధి కార్యక్రమాలపై చర్చించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక జల రంగంలో వచ్చిన అభివద్ధి, చేపట్టిన అభివద్ధి పథకాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు వివరించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జాగ్రత్త వహించారు. అనంతరం చెరువు పండగ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకొని కట్ట పై ఏర్పాటు చేసుకున్న భోజనాలను ప్రజలకు అందించారు.పండుగ కార్యక్రమంలో ఒడిసిఎమ్ ఎస్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, ఎంపీడీవో సుమనవాని, ఎంపీఓ పసరగొండ రవి, తాసిల్దార్ సుభాషిని, మండల ప్రత్యేక అధికారులు, గ్రామాల ప్రత్యేక అధికారులు, అన్ని గ్రామాల కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

నల్లబెల్లి : తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని రంగాయచెరువులో గురువారం చెరువుల పండుగను పురస్కరించుకొని చుట్టుపక్క గ్రామాల ఆడపడుచులు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి మంగళ హారతులు, బతుకమ్మలతో, బోనాలు ఎత్తుకొని ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రంగయచెరువులో పువ్వులు, పసుపు, కుంకుమ వేసి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ రైతన్నకి శాశ్వత జలకళ ఈ రంగాయచెరువు ద్వారా ఏర్పడుతుందని అన్నారు. నాడు చుక్క నీరు లేకుండా నియోజకవర్గంలోని చెరువులు ఎండిపోయాయి నేడు నియోజకవర్గంలోని ప్రతి చెరువు నిండుకుండలా 3 పంటలకు అనుకూలంగా సాగునీరు అందించే విధంగా తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్, నాటి నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు చొరవతో రైతుల పాదాలను ముద్దాడుతున్న గోదావరి జలాలు. రామప్ప నుండి రంగాయ చెరువు నీటిని పంపు చేసి నియోజకవర్గంలో గోదావరి జలాలతో జలకల ఏర్పడే విధంగా సస్యశ్యామలం చేశారని తెలిపారు. గోదావరి జలాలను ఈ చెరువులోకి తీసుకురావడానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో 1,52,739 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే విధంగా కాలువలు నిర్మాణం చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందే విధంగా చూస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 66 కోట్లతో మిషన్ కాకతీయ కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గంలోని 272 చెరువుల అభివద్ధికి తోడ్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్త, పిఎసిఎస్ డైరెక్టర్ మురళీధర్ రావు, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ గోనెల పద్మ నరహరి, ఆర్డీవో శ్రీనివాసు, మండల స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎమ్మార్వో దూలం మంజుల, ఎంపీఓ కూచన ప్రకాష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, క్లస్టర్ బాధ్యులు, ఆయకట్టు రైతులు, ఇతర చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య







నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందజేస్తున్నామని జెడ్ పి హెచ్ ఎస్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు అన్నారు. శాయంపేట గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పాఠశాలలో విద్యార్థులు సాధించిన ప్రగతి పై ముద్రించిన ఫ్లెక్సీ తో ర్యాలీని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. పాఠశాలలో అందిస్తున్న సేవలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. క్రీడలలో, కాంపిటీషన్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చూపుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారంతో అందిస్తున్న మధ్యాహ్న భోజనం, ఉచిత స్కూల్ యూనిఫామ్ పంపిణీ, పాఠ్యపుస్తకాల పంపిణీ అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోని చేర్పించాలని సూచించారు. బడిబాట కార్యక్రమం ప్రారంభించిన నాటినుండి ఆరవ తరగతి చదువుతున్న 22 మంది విద్యార్థుల పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం ఎండి అజీముద్దీన్, షౌకత్ అలీ విద్యార్థులు పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరుతో పాటు వివిధ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల పరిదిలోని ఆవాస ప్రాంతాలలో తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ, జిల్లా విద్యాశాఖ ఆదేశం మేరకు జెడ్పిహెచెస్ వేలేరు, పీచర కాంప్లెక్స్ హెచ్ ఎంలు పి.నాగకుమారి, డి నవీన్ కుమార్ల సూచనమేరకు ఉపాధ్యాయులు, సిఆర్పిలు మొగిలిచెర్ల శ్రీనివాస్ , వెంకటేశ్ ల అధ్వర్యంలో జోరుగా బడిబాట నిర్వహిస్తున్నారు. జెడ్పిహెచెస్ వేలేరు పాఠశాల పరిధిలోని వేపలగడ్డ తండా, లక్ష్మి తండా, శాలపల్లి గ్రామాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించి 14మంది ని పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్, సుదర్శన్, బొల్లం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్ చింతలతండాలో హెచ్ ఎం నట్టె మహేశ్వర్, సిఆర్పి శ్రీనివాస్ , అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉడుత గూడెం గ్రామ పరిధిలో ఇంటింటికి తిరుగుతూ,అంగన్వాడి కేంద్రంలో ఉన్న తల్లిదండ్రులతో అంగన్వాడి టీచర్ కొండేటి ప్రణీత అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి, కరపత్రములు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన ఉచిత విద్య అందుతుందని మీ పిల్లలకు మీకు అందుబాటులో ఉన్న ఈ పాఠశాలలోనే మీ పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.

అంగన్వాడి కేంద్రం నుండి ఒకటవ తరగతిలో రెండు అడ్మిషన్లు, ప్రైవేటు పాఠశాలల నుండి మూడవ, నాలుగో తరగతిలో రెండు అడ్మిషన్లు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా బరిగల రాధిక, పేరెంట్స్ తాటికాయల సమత, ఆకులపల్లి రవి,రాజు, విజయ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నడికుడ : ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన, ఉపాధ్యాయులతో మెరుగైన విద్యాబోధన చేసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం జరుగుతుందని నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని విద్యార్థుల ఇండ్లకు చేరుకొని ఆంగ్ల బోధన గురించి, మన ఊరు మనబడి కార్యక్రమం కింద ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమ వివరాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ, విద్యార్థులను పాఠశాలలో అడ్మిషన్ చేసుకోవడం జరుగతుందన్నారు.

మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రతి తరగతి గదిని ఆధునీకరించి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు, బాల బాలికలకు ప్రత్యేకమైన మూత్రశాలలు, మరుగుదొడ్లు, త్రాగడానికి మంచినీరు వసతిని విశాలమైన ఆటస్థలం రూపొందించడం, పాఠశాల వేదికను ఏర్పాటు చేయడం, అందమైన రంగులు వేయించడం, విద్యార్థుల భద్రత దష్ట్యా పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించడం, గేటు నిర్మించడం జరిగిందని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్ పాల్గొన్నారు.



నిరుపేదలకు అన్యాయం చేస్తున్న చల్లా

నవతెలంగాణ-నడికూడ

టీడీపీ కార్యకర్తలశ్రమతో ప్రజాప్రతినిధిగా ఎన్నికై చల్లా ధర్మారెడ్డి అభివృద్ధి పేరట అధికార పార్టీలో చేరి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సబ్సిడీ రుణాలు తన వారికి ఇస్తూ అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని పరకాల నియోజకవర్గ ఇంచార్జీ గన్నోజు శ్రీనివాసచారి విమర్శించారు. గురువారం నడికుడ మండలం పులిగిల్లలో గడపగడప గన్నోజు అనే కార్యక్రమంతో రోడ్ షో నిర్వహించారు. పులిగిల గ్రామంలో మహిళలు మంగళహారతులతో గన్నోజు శ్రీనివాస్ చారికి స్వాగతం పలికారు. డప్పు చప్పులతో కోలాటాలతో గ్రామంలోని గడపగడప గన్నోజు తెలుగుదేశం కార్యక్రమాలు ఇంటింటికి పాంప్లెంట్ పంచుతూ గ్రామపంచాయతీ వద్ద కార్నర్ మీటింగ్లో పరకాల నియోజవర్గం ఇన్చార్జి గన్నోజు శ్రీనివాస చారి మాట్లాడారు.

మిషన్ కాకతీయతో చెరువుల పునరుజ్జీవం

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

మిషన్ కాకతీయ పథకంతో చెరువుల పునరుజ్జీవం చెందాయని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో గురువారం మండలంలోని వివిధ గ్రామాల పరిధిలోని చెరువల కట్టలపై 'చెరువుల పండుగ' నిర్వహించారు. నర్సంపేట-మాధన్నపేట పెద్ద చెరువు కట్టపై ఉత్సవాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, మాధన్నపేట సర్పంచ్ మొలుగూరి చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ముందు చూపుతో చేపట్టిన ప్రాజెక్టు పథకాల వల్ల రాష్ట్రంలో జలకల ఉట్టిపడుతుందన్నారు. ఒక నాడు నెర్రలు వారిన పంట పొలాలు నేడు పచ్చని పసిడి తోరణంగా స్వాగతం పలుకుతున్నాయన్నారు. మిషన్ కాకతీయతో చెరువలన్నీ పునర్విజీవనం చెంది నిండు కుండలా మారాయని తెలిపారు. సాగు నీటి రంగానికి అత్యంత ప్రాధన్యనిచ్చి తొలత మిషన్ కాకతీయ ద్వారా పుడిక మట్టి తీసి చెరువులను పునర్మించడం జరిగిందన్నారు. ఫలితంగా ప్రతి రైతు నేడు ఇళ్ల ధాన్యగారమైందని సంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో 272 చెరువులను రూ.66 కోట్లతో ఆధునీకరించుకొని 35 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించామని తెలిపారు. రూ.36 కోట్లతో 13 చెక్ డ్యామ్‌లను నిర్మాణం చేశామని చెప్పారు. 8 కోట్లతో మాధన్నపేట పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా పనులను చేపట్టి బోటింగ్ సౌకర్యం కల్పించి పర్యాటకులకు ఆహ్లాదం పంచామన్నారు. మరో రూ.3 కోట్లతో పాకాలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు. మాధన్నపేట పెద్ద చెరువులోకి రంగయ చెరువు నుంచి గోదావరి జలాలను గ్రావిటీ ద్వారా నింపామన్నారు. ఈ రెండు యేండ్లగా చెరువు నిండు కుండలాగా ఉందని తద్వారా ఆయకట్టంతా యాసంగిలో పంటను సాగు చేశారన్నారు. వ్యవసాయం, నీటి పారుదల రంగంతో పాటు ప్రజా సంక్షేమం, అనేక రంగాల్లో సమూలాభివృద్ధిని సాధించామని తెలిపారు. దశాబ్ది ఉత్సవాలలో తెలంగాణ సాంస్కృతిక కళతో ఈ ఉత్సవాలను నిర్వహించుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. ప్రజలందరూ పాలుపంచుకొని ఆనందాలను పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోతె కలమ్మ, జెడ్పీటీసీ కోమండ్ల జయమ్మ, ఆర్డీవో సీ.శ్రీనివాసులు, ఏసీపీ సంపత్‌రావు, ఎంపీడీవో శ్రీనివాస్, కౌన్సిలర్‌లు దార్ల రమాదేవి, జుర్రు రాజు యాదవ్, ఎండీ.పాషా, టీఆర్ఎస్ నాయకులు మచ్చిక నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

11న కవి సమ్మేళనం : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జనగామలో ఈనెల 11న తెలంగాణ సాహిత్య దినోత్సవం సందర్భంగా కవి సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు తెలంగాణ అస్తిత్వం-సాధించిన ప్రగతి అనే అంశంపై కవి సమ్మేళనం ఉంటుందని, తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ సాధించిన ప్రగతి అనే అంశంపైన మాత్రమే కవితలు రాయాలని కోరారు. రచయిత రాసే కవితా 12 లైన్లకు మించకుండా ఉండేలా చూడాలని, రాసిన కవిత ప్రతిని ముందస్తుగా ఈనెల 10వ తేదీన సాయంత్రము 3 గంటలలోపు జిల్లా కలెక్టరేట్‌లోని డీపీఆర్‌ఓ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఉర్దూ కవులకు, కవితలకు కూడా అవకాశం ఉందని చెప్పారు. కవి సమ్మేళనంలో చదివిన కవితలు అన్ని కలిపి ఒక సంకలనంగా వేస్తారని చెప్పారు. జనగామ జిల్లా పరిధిలోని కవులు కవి సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

కాంగ్రెస్ బలోపేతానికి యువత ముందుండాలి : మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల

నవతెలంగాణ-మల్హర్ రావు

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత ముందుండాలని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశంలో భారత దేశం నలుమూలల నుండి వచ్చిన ఆఫీస్ బేరర్లు, యువత రాష్ట్ర అధ్యక్షులను ఉద్దేశించి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇవ్వడమే కాక, చమురు, నిత్యావసర సరుకుల ధరలు పెంచడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రాబోయే కొద్దీ రోజుల్లో దేశంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రచురించిన యూత్ డిక్లరేషన్ ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.

దశాబ్ది ఉత్సవాలు కాదు.. ప్రజల్ని మోసం చేసే ఉత్సవాలు

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు కాదని ప్రజల్ని మోసం చేయడానికే చేస్తున్న ఉత్సవాలని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు దశాబ్ది ఉత్సవాలు ఎవరికోసం, ఎవరిని ఉద్ధరించడానికి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో చెప్పాలని సీఎం కేసీఆర్‌ను సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు, అధికార పార్టీ నాయకులు చెరువు కట్టలమీద బోనాలు, బతుకమ్మలు, బంతి భోజనాలు, విందులు, వినోదాలు ఎందుకు ఎం సాధించారని చేస్తున్నారో రైతులకు అర్థం కావడం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినట్లు రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేశారని చెరువు కట్టల మీద సంబరాలు జరుపుకుంటున్నారాని ప్రశ్నించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఐకెపి కల్లాల్లో పోసి నెలల తరబడి ఎదురుచూసిన కాంటాలు పెట్టె దిక్కులేదని, ఒక వేళ కాంటాలు పెట్టినా తరుగు పెరుతో క్వింటాల్ బస్తాకు 4 నుండి 8 కిలోలు కట్టింగ్ చేస్తున్నారని వాపోయారు. ధాన్యం తూకం అయిన వెంటనే రైతుకు ట్రక్ సీట్ ఇవ్వకుండా కోత విధిస్తూ రైస్ మిల్లుల చుట్టు తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గండ్లు పడిన చెరువులకు మరమ్మతులు చేయని ప్రభుత్వం చెరువు కట్టల మీద సంబరాలు ఎలా జరుపుతున్నారో చెప్పాలన్నారు. గోదావరిపై కోట్ల ప్రజాధనంతో కట్టిన కాళేశ్వరం (మేడిగడ్డ) ప్రాజెక్టు వలన పెద్దపల్లి, భూపాలపల్లి రెండు జిల్లాల రైతులకు వ్యవసాయానికి కావలసిన సాగునీరు, త్రాగునీరు ఒక చెంచాడు నీరైనా ఇవ్వకుండా సంబరాలు చేయడం సిగ్గుచేటన్నారు. రైతులు పంటలు నష్టపోయి అప్పులతో ఆత్మహత్యలు చేసుకుంటే రైతులను రక్షించాల్సింది పోయి రైతులను భక్షించే కార్యక్రమాలు చేయడం సరికాదన్నారు. రైతుల్ని, ప్రజల్ని మోసం చేయాలని చూస్తే రానున్న రోజుల్లో ప్రభుత్వానికి బుద్ధి చెపుతారని హెచ్చరించారు. అన్నారం బ్యారేజీ వద్ద ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతం నీళ్లు ఈ ప్రాంతానికి వస్తున్నాయా.? లేదా అనేది కూడా తెలియకుండా ఇంకా రైతుల్ని, ప్రజలని మోసం చేయాలని ఇక్కడి నీళ్లంతా ఎక్కడికో సుదూర ప్రాంతానికి తరలించుకుపోతుంటే నాటి రజాకారుల పాలనను తలపిస్తోందన్నారు. ఇదంతా ఒక రాజకీయ డ్రామాని, గ్రామాల్లో ప్రజల్ని పావులుగా వాడుకుంటున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే ఈ ఉత్సవాలు ప్రజాధనంతో జరుపుకుంటున్నారని తెలిపారు.

కాళేశ్వరం గోదావరి నీళ్లు దోచుకుపోతున్నందుకా ఉత్సవాలు ?

నవతెలంగాణ-మహదేవపూర్

చెరువుల పండగ దేనికి గోదావరి కాళేశ్వరం జల్లులతో మహదేవపూర్ మండలంలో ఏ చెరువు నిండిదని చెరువులో ఉత్సవాలు కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు ఆరోపణ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండిపోయిన చెరువులో ఉత్సవాలు ఎవరైనా చేస్తారా ఎండిపోయిన చెరువులో రైతుల వద్ద కల్లాల వైపు చూస్తే ఉత్సవాలు చేయాలా వద్ద అనేది తెలుస్తోంది. రైతుల బాధకాళేశ్వరం నీళ్లఈ ప్రాంతానికి ఇవ్వకుండా మన నీళ్లు ఈ పాలకులుదోచుకుపోతున్నందుకు ఈ ఉత్సవాల అని యువజన కాంగ్రెస్ నాయకులు మేసినేని రవిచందర్, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబులు అన్నారు.

కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ ఆశీర్వాదం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలం కాళేశ్వరం ఆలయం ఉద్యోగి తునురి రాజయ్య రెండవ కూతురు సుప్రియ-గంగాధరిల వివాహానికి కాళేశ్వర ఆలయం చేర్మెన్ లింగంపల్లి శ్రీనివాస్ రావు గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట నాగుల సంతోష్, మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్ రావ, నాయకులు కార్యకర్తలు దేవస్థానం సిబ్బంది ఉన్నారు

పోచయ్య ఇంటిని అధికారులు సందర్శించాలి

ఎంపీపీ మల్హర్ రావు

నవతెలంగాణ-మల్హర్ రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని మందపెల్లి పోచయ్య ఇంట్లో గత ఐదారు రోజులుగా అకస్మాత్తుగా మంటలు చెలరేగుతున్న విషయంపై రెవెన్యూ, పోలీస్ అధికారులు సందర్శించి అమిస్టరీని చేధించాలని మండల ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు కోరారు. పోచయ్య ఇంట్లో ఆకస్మాత్తుగా మంటలు మండుతూ ఇంట్లో రోజుకో వస్తువు కాలిపోతున్న విషయాన్ని పలు పత్రికల్లో వస్తున్న కథనాల ద్వారా తెలుసుకున్న ఎంపీపీ తన బందంతో గురువారం బాధిత ఇంటిని సందర్శించారు. భయాందోళనకు గురవుతున్న బాధిత కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పడవద్దని సంబంధించిన అధికారుల దష్టికి తీసుకపోయి అకస్మాత్తుగా మంటలు చెలరేగడానికి గల కారణాలేమిటో తెలుసుకునే ప్రయత్నం చేస్తామన్నారు. ఫోన్‌లో రెవెన్యూశాఖ అధికారులతో మాట్లాడారు. అనుమానస్పద మంటలపై పూర్తి సమాచారం సేకరించాలన్నారు.

సంబరాలు చేయడం సిగ్గుచేటు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని ఒక్క చెరువులో చుక్క నీరు లేకపోగా, గత వర్షాకాలంలో అధిక వర్షాలతో గండ్లు పడ్డ చేరువులకు మరమ్మతులు చేయలేని ఈ ప్రభుత్వం సంబరాల పేరుతో కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేయడం సిగ్గుచేటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆరోపించారు. ఒక వైపు రైతుల ధాన్యం సకాలంలో కొనుగోలు చేయక, చేసిన ధాన్యం బస్తాలు తరలించక, విక్రయించిన ధాన్యం సొమ్ము రాక, రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం ప్రజాధనంతో అధికారపార్టీ నాయకులు, అధికారులు నత్యాలు చేయించడం దారుణమన్నారు.

క్రీడలపై యువత ఆసక్తి పెంచుకోవాలి

నవతెలంగాణ- ఏటూరునాగారం ఐటిడిఏ

యువత ఆసక్తితో క్రీడల్లో పాల్గొనాలని, విజయం వారి వైపే ఉంటుందని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. దివంగత మాజీ సీబీఐ డైరెక్టర్, మంత్రి కాకులమర్రి విజయరామారావు జ్ఞాపకార్థం ఏటూరునాగారం జెడ్పీహెచ్ఎస్‌లో మే 26 నుంచి ఈనెల 8వ వరకు జరిగిన జిల్లా స్థాయి టెన్నీబాల్ టోర్నమెంట్ ఫైనల్స్ గురువారం జరిగాయి. ఈ ఫైనల్స్‌లో ములుగు, ఏటూరునాగారం జట్లు తలపడగా ములుగు జట్టు విజయం సాధించింది. ఏటూరునాగారం జట్టు 12 ఓవర్లలో 80 పరుగులు చేయగా ములుగు జట్టు 11 ఓవర్లలో 81 పరుగులు చేసి విజేతగా నిలిచింది. విజేతలకు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు మొదటి బహుమతి రూ.30116ల నగదు, కప్, రెండో బహుమతి రూ.20116ల కప్‌ను ప్రకటించారు. కాగా క్రీడల ముగింపు సమావేశానికి ఎమ్మెల్యే సీతక్క హాజరై వారి చేతుల మీదుగా క్రీడాకారులకు నగదుతోపాటు కప్‌లను బహుకరించారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ



రాజకీయాలు క్రీడలతోనే నేర్చుకున్నానని, కేవలం ఎన్నికల సమయంలోనే క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి గెలుపుకోసం శ్రమిస్తామన్నారు.

క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుంది

క్రీడలతో యువతలో క్రమశిక్షణ పెరుగుతుందని ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్ అన్నారు. రన్నరప్ జట్టుకు ఆయన నగదు, కప్‌ను అందజేసి మాట్లాడారు. క్రీడలు మానసికోల్లాసం, సమాజంలో ఎలాంటి చెడు మార్గాలకు పోకుండా క్రీడలు దోహదపడుతాయన్నారు.

క్రీడాకారులకు అండగా ఉంటా: లక్ష్మణ్‌బాబు

ములుగు జిల్లాలోని క్రీడాకారులందరికి అండగా ఉంటానని, వారికి ఎలాంటి సాయం కావాలన్న చేయడానికి వెనుకాడేది లేదని ఏటూరునాగారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ క్రీడలు ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్‌లో క్రీడా మైదానాన్ని మరింత అభివద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు తమకు సహకరించా లన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, ఎంపీపీ అంతటి విజయ, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, సీఐ రాజు, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీటీసీ కోట నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు నూతి కష్ణమూర్తి, ప్రదీప్‌రావు, తాడూరి రఘు, పెండ్యాల ప్రభాకర్, అల్లి శ్రీనివాస్, ఖాజాపాషా, కాంగ్రెస్ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, చిటమట రఘు, అప్సర్, దేవేందర్, సులేమాన్, మేనేజ్‌మెంట్ కన్నెబోయిన రాజు, ప్రశాంత్, భాస్కర్ పాల్గొన్నారు.

అంబరాన్నంటిన జల సంబరాలు

కానరాని స్థానిక నేతలు

జడ్పి చైర్మెన్‌కు అవకాశం ఇవ్వలేదని కార్యకర్తల ఆందోళన

ఈ ప్రాంత నాయకులను రైతులనుపిలవలేదు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జల సంబరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాలేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అన్నారం (సరస్వతి) బ్యారేజీ వద్ద బుధవారం రాత్రి పండుగ వాతావరణంలా ఆటపాటలతో లేజర్ లైటింగ్ దశ్యాలతో జల సంబరాలు అంబరాన్నంటాయి ఈ సందర్భంగా రాష్ట్రమంత్రి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా సంబరాలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వస్తున్నారని ముందుగా ప్రకటించడంతో వివిధ కారణాలతో ఆశావాహులు తమ తమ వినతులతో రాష్ట్ర మంత్రికి సమర్పించడానికి సిద్ధమయ్యారు ఈ క్రమంలో రాష్ట్ర మంత్రి హాజరుకాకపోవడంతో నిరాశకు గురయ్యారు. కనీసం తమ ప్రాంత నాయకునికి వినతులు సమర్పించుకుందామన్న నియోజకవర్గ స్థాయి నాయకుడు కానరాకపోవడంతో వారి ఆశలు అడియాశలయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల నిర్మాణంలో రైతులను ఒప్పించడంలో ప్రముఖ పాత్ర పోషించిన మాజీ ఎం ఎల్ ఏ పుట్ట మధు తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు సంబరాలకు హాజరు కాకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. ఇదిలా ఉంటే స్థానిక బీఆర్ఎస్ పార్టీ మంథని ఇంచార్జ్ పుట్ట మధు హాజరు కాకపోవడం, హాజరైన జిల్లాపరిషత్ చైర్మెన్ జక్కు శ్రీహర్షిణీ కి మాట్లాడే అవకాశం ఇవ్వలేదని కార్యకర్తలు ఆందోళన చేపట్టడం విశేషం. వరంగల్ జడ్పీ చైర్మన్ ను పిలవడం మంథని మాజీ ఎమ్మెల్యే పెద్దపెల్లి జెడ్పిచైర్మన్, నియోజకవర్గ ఇన్చార్జి ఈ ప్రాంత రైతులను ఒప్పించి భూములు ఇప్పించి మేడిగడ్డ ప్రాజెక్టుకు ఎంతో సహకరించిన పిలక పోవడం కారణంతోనే ఈ ప్రాంత నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా భూములు ఇచ్చిన రైతులతో మాట్లాడించకపోవడం ఎక్కడో టేకుమట్ల రైతులను నాయకులను పిలిపించి అవకాశం ఇవ్వడం మరోపక్క అన్నారం ప్రాంతానికి చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని నాయకులు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,



సాగునీటి దినోత్సవ సంబరాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని 15 గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో చెరువుల, కుంటల వద్ద సాగునీటి దినోత్సవ సంబరాలు గురువారం నిర్వహించారు. పొద్దంతా భానుడు భగభగ మండుతూ తన ప్రతాపం చూపడంతో సాయంత్రం పూట చల్లని వాతావరణంలో ఆటపాటలతో అధికారులు, ప్రజాప్రతినిధులు సాగునీటి సంబరాలు నిర్వహించారు. డప్పు చప్పులతో బయల్దేరి చెరువుల వద్ద వైభవంగా సాగునీటి దినోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహమూర్తి, ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, పీఏసీఎస్ చైర్మన్ ప్రకాష్ రావు, ఉప సర్పంచ్ చంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు తిరుపతిరావు, రమేష్ రెడ్డి, రాజేశ్వర్ రావు పాల్గొన్నారు.



కేంద్రమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

బిజెపి ఉమ్మడి జిల్లా శిక్షణ తరగతుల కన్వీనర్ దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 10న ఈశాన్య రాష్ట్రాల అభివద్ధి శాఖ మంత్రి బీఎల్ వర్మ పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ ఉమ్మడి జిల్లా శిక్షణ తరగతుల కన్వీనర్ పాకనాటి దామోదర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో సంయుక్త మోర్చాల సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని బిజెపి అనుబంధం విభాగాల యువమోర్చా, కిసాన్ మోర్చా, ఓబిసి మోర్చా, ఎస్సి మోర్చా, ఎస్టీ మోర్చా, మహిళా మోర్చా, మైనారిటీ మోర్చాల ప్రతినిధులు సుమారు 1000 మంది హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, మండల ప్రధాన, కార్యదర్శులు మారం రవికుమార్, కడుదుల నిరంజన్ రెడ్డి, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ ఐర్నేని రామారావు, దుంపల సంపత్, పెనుగొండ సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



గాయపడ్డ దంపతులకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మంగపేట

గాయపడి అనారోగ్యంతో మంచానికి పరిమితమైన ఇల్లెందుల ఉషారాణి, రామారావు దంపతులకు శ్రీరామక్రిష్ణ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. రాజుపేట సినిమా హాల్ ప్రాంతంలో ఉంటున్న దంపతులను గురువారం శ్రీరామక్రిష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు బాడిశ నాగ నవీన్ బృందం కలిసి వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకోని మేమున్నామంటూ భరోసా ఇవ్వడంతో పాటు తక్షణ వైద్యం, కుటుంబ అవసరాల కోసం నగదును అందజేశారు. రామారావు కడుపులో గడ్డలు కావడంతో ఆపరేషన్ చేసుకోగా ఉషారాణి ఇటీవల కిందపడడంతో మోకాలుకు గాయంతో మంచానికి పరిమితమయ్యారు. పూట గడవని పరిస్థితితో వైద్యం చేసుకోలేని నిస్సహాయ స్థితిలో ఉండగా విషయాన్ని తెలుసుకున్న శ్రీరామక్రిష్ణ ట్రస్ట్ వారిని ఆదుకోని ఆర్థిక సహాయాన్నిఅందజేసింది. ట్రస్ట్ సభ్యులు బాడిశ ఆదినారాయణ, గుమ్ముల వీరస్వామి, ఇందారపు రమేష్, మునిగల మహేష్, చౌలం వేణువర్ధన్, గట్టిపల్లి అర్జున్, కొమరం శివాజీ, సముద్రపు జగదీష్, ఇల్లెందుల సమ్మయ్య, లక్ష్మయ్య కిరణ్, మేడ నాగ సాగర్ లు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

బాలింత, గర్భిణీలకు, కిశోరలకు సమతుల్య ఆహారం కల్పిస్తూ, అనేక సదుపాయాలను కల్పించి అంగన్ వాడీ కేంద్రాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందని సీడీపీఓ ఫ్లోరెన్స్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్ వాడీ కేంద్రం నందు అక్షరాభ్యాసం అంగన్ వాడీ టీచర్ మునిగాల రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పోషక విలువలపై గర్భిణి, బాలింత స్త్రీలకు అవగాహన కల్పించారు. అంగన్ వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సిబ్బంది మునిగాల రాణి, ప్రభ, స్వరూప, లలిత, మాధవి, రాణి, సునీత, సరోజ, భవాని, తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ములుగు

మతుడి కుటుంబానికి సాయం అందించిన ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహదయాన్ని చాటుకున్నారు. వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన బుర్ర ఆదినారాయణ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న తస్లీమా గురువారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్ర పటానికి పూలతో నివాళలర్పించారు. అతడి మరణం బాధాకరమని, మతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించి సహదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

భూస్వాములకు దోచిపెడుతున్న ధరణి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమన్న

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2018 లో తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ధరణి పోర్టల్ ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో సన్న చిన్న కారు రైతుల జీవితాలు దుర్భరమైపోయి, భూస్వాములకు కాసుల వర్షం కురిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొమ్ము రోజు సోమన్న విమర్శించారు. మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ ధరణి పోర్టల్ పూర్తిగా సామాన్యుల పాలిట శాపంగా మారిందన్నారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ రైతులకు భూమి హక్కు గుర్తింపు పత్రాలపై సర్వే నెంబర్ , మొత్తము భువిస్తీర్ణము , పట్టాదారు పేరు , భూమి కాస్తుదారు కాలము కొనసాగుతూ వచ్చింది. దగా కోరు ధరణి పోర్టల్ ఏర్పడ్డ తర్వాత కాస్తుదారు కాలము తొలగించబడిందన్నారు. కాస్తు దారు కాలం తొలగించబడడంతో గతంలో భూస్వాముల వద్ద ఖరీదు చేసిన రైతుల పేర్లు తొలగించబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదుల , వందల ఎకరాల భూమి కూడా ఎవరైతే అమ్ముకొని పోయారో ధరణి పోర్టల్ లో పట్టాదారు కాలంలో చూపిస్తూ వాస్తవంగా కొనుగోలు చేసిన రైతులకు నిరాశ మిగిలిపోయిందని తెలిపారు. భూమి కొనుగోలు చేసిన రైతులు కోర్టు చుట్టూ తిరిగిన న్యాయం జరగడం లేదని, ఇప్పుడున్న విధానం ప్రకారం ఎవరి పేరు అయితే పట్టాదారుకాలంలో ధరణిలో ఉందో వారు సంతకం పెడితేనే తప్ప భూమి రిజిస్ట్రేషన్ చేయలేమని రెవెన్యూ అధికారులు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పైన పేర్కొన్న ఇప్పుడు ఉన్న విధానంను రద్దుచేసి వాస్తవంగా తహశీల్దారు భూమి మోకా మీదికి పోయి వాస్తవ రైతులకు గుర్తించి పట్టాదారు కాలంలో భూమిహక్కు పత్రము కల్పించాలని వారు డిమాండ్ చేశారు. భూస్వాములను, జమీందారులను, కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వము ధరణి పోర్టల్ తెచ్చి సామాన్యుల నడ్డి విరుస్తుందని దుయ్యబట్టారు.

మానవుల విగ్రహాలు పెట్టొద్దు

నవతెలంగాణ-మల్హర్‌రావు

దేవుళ్ళ రూపంలో మానవుల విగ్రహాలు పెట్టకూడదని, దీనికి సంబంధించిన ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని భారత యాదవ సమితి (బీవైఎస్) రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నగేష్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ యాదవ్, లీగల్ అడ్వయిజర్ బొర్రోజు శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర నాయకులు తోకల శ్రీనివాస్ యాదవ్‌లు హైదరాబాద్ లో గురువారం రాష్ట్ర గవర్నర్ తమిళసై ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు హైదరాబాద్ ఫిలింనగర్‌లోని ఫిలిం ఛాంబర్ దగ్గర, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న శ్రీకష్ణుని రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలను తొలగించాలని గవర్నర్‌కు విన్నవించారు. ఈ విషయంలో గవర్నర్ సానుకూలంగా స్పందించినట్లుగా చెప్పారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామానికి చెందిన ఒడేటి లచ్చిరెడ్డి కి అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సహాయం కొరకు బొమ్మాపూర్ సర్పంచ్ రవీందర్ రెడ్డి మంథని నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ తెలుపగా వారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1,00,000 రూపాయల .ఎల్ఓసి మంజూరు చేయించిన పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ వారి వ్యక్తిగత సహాయకుడు నిమ్స్ హాస్పిటల్ కు వెళ్లి ఎల్ఓసి పత్రాన్ని అందజేయడం జరిగింది.

ఎల్ఓసీని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మంథని నియోజక వర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామానికి చెందిన ఒడేటి లచ్చిరెడ్డి కి ఎల్ఓసీని మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ గురువారం పంపిణీ చేశారు.

ఐటిఐలో ప్రవేశాలకు ఆహ్వానం

నవ తెలంగాణ-వాజేడు

ఎన్‌సీవీటీ ప్యాట్రన్ కింద ఇంజనీరింగ్, నాన్ ఇంజనీర్ ట్రేడ్లలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వాజేడు ఐటిఐ ప్రిన్సిపాల్ పానుగంటి శేఖర్ ప్రకటనలో తెలిపారు. వాజేడు మండలం ఇండస్ట్రీయల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఐటిఐ 2023-24 విద్యా సంవత్సరానికి గాను కోపా, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్, సివిల్, ట్రేడ్లలో 136సీట్ల లో ఖాళీ లు వున్నాయి, కావున ఆసక్తి కలిగిన విద్యార్థిని, విద్యార్థులు వినియోగించుకోవాలని జూన్ 10తేదీ వరకు వెబ్‌సైట్ నందు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

ఐఓసీ సమావేశంలో అన్నీ తానైన సందీప్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అమెరికాలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సమావేశంలో జనగామకు చెందిన వంగాల సందీప్‌రెడ్డి అన్ని తానై వ్యవహరించారు. పార్టీ అధినేత రాహుల్ గాంధీకి స్వాగతం పలకడం నుండి దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేశారు. అమెరికాలోని ప్రవాస భారతీయులతో క్యాలిఫోర్నియా, శాన్ ఫ్రాన్సిస్కో, న్యూయార్క్, వాషింగ్టన్, న్యూ జెర్సీ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన సమావేశాల్లో రాహుల్‌గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో సందీప్ రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రస్తుతం సందీప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఎన్నారై శాఖకు వైస్ ప్రెసిడెంట్ గాను, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్‌కు జనరల్ సెక్రెటరీగా, కాంగ్రెస్ పార్టీ అనలైజర్ కమిటీ చైర్మన్ గా, కాలిఫోర్నియా చాప్టర్ ఎన్నారై వైస్ ప్రెసిడెంట్‌గా పార్టీకి సేవలు అందిస్తున్నారు. సందీప్ రెడ్డి తల్లి వంగాల కళ్యాణి వరుసగా మూడు పర్యాయాలు జనగామ మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు. తండ్రి వంగాల మల్లారెడ్డి ప్రస్తుతము చీటాకోడూర్ పీఏసీఎస్‌లో డైరెక్టర్‌గా ఉన్నారు. సందీప్ రెడ్డి 16 సంవత్సరాల క్రితం అమెరికాకు వెళ్లినట్లు తండ్రి మల్లారెడ్డి చెప్పారు. మాజీ శాసనసభ్యులు, పీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పెద్ద కుమారుడు ప్రశాంత్ రెడ్డి కూడా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సమావేశాల్లో సందీప్ రెడ్డితో పాటు పాల్గొన్నారు.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని వివిధ గ్రామాల్లో పలు శుభకార్యాలలో ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పాల్గొన్నారు. ములుగు మండలంలోని మల్లంపెల్లి గ్రామానికి చెందిన కలిపాక శ్రీను-స్వాతిల కూతురి సారీ ఫంక్షన్‌కు, మేకల కార్తీక్ నూతన గహ ప్రవేశానికి, కోడారి ఓదెలు కూతురి వివాహానికి, శివం గార్డెన్ లో గోలి శివప్రసాద్ రెడ్డి- ప్రవళికల వివాహానికి, ఎలక్ట్రికల్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క గురువారం పాల్గొని ఆశీర్వదించారు. అదేవిధంగా ములుగులీలా గార్డెన్ మూడు కసన్ సింగ్ కూతురి వివాహానికి, ఇంచెర్ల ఎమ్మార్ గార్డెన్ లో సాంబ శివ రెడ్డి కూతురి వివాహానికి హాజరై నూతన వధు వరులను ఎమ్మెల్యే సీతక్క ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి, శ్యామ్ రావు రాంరెడ్డి, రాజిరెడ్డి, ఐలయ్య కర్ణాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, అధికార ప్రతినిధి వంశీ కష్ణ రాజేశ్వర్ రావు, మహేందర్, దేవేంద్రచారీ, కర్ణాకర్‌రెడ్డి, నరేందర్, సురేష్, పైడి, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.